http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 09 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# కొత్తగా కమలదండు!





- బీజేపికి స్పేస్ ఇచ్చిన మండలి ఎన్నికలు
- ఉత్తర తెలంగాణలో పట్టు నిలుపుకున్న కమలం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డైలాగ్ వార్
- పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్‌లోకి బీజేపీ
- కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు
- తాజాగా రెండు ఎమ్మెల్సీల సీట్లు గెలవడంతో కొత్త ఆశలు
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది

నిజామాబాద్

తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఓవైపు అధికార కాంగ్రెస్, మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నువ్వా - నేనా అన్నట్లు డైలాగ్ వార్ నడుస్తూ వస్తోంది. కట్ చేస్తే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల నాటి నుంచి సీన్ లోకి బీజేపీ వచ్చేసింది. సందర్భాన్ని బట్టి కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేస్తూ ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటి రాబోయే రోజుల్లో తమకు తిరుగు ఉండబోదన్న సందేశాన్ని ప్రత్యర్థి పార్టీలకు పంపే ప్రయత్నం చేసిందిఇటీవలే తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు(2 టీచర్, 1 గ్రాడ్యుయేట్) జరిగాయి. అయితే ఉత్తర తెలంగాణ పరిధిలో జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. టీచర్ల ఓట్లను తమ వైపునకు ఆకర్షించటంతో పాటు, కీలకమైన గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ జెండా ఎగరవేసింది. తద్వారా? 2 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో - మిగతా3లో




## రాష్ట్ర హక్కులపై ప్రతిపాదనలు

- తెలంగాణ ఎంపీల సంచలన నిర్ణయం..
- వాటి కోసం ప్రతిపాదనలు సిద్ధం..
- రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు
- ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు హాజరు
- బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరు

హైదరాబాద్

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మ్మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ - మిగతా3లో

## మహిళలు రాణించాలంటే

# చదువుకోవాలి

- రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలి
- ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుంది
- అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నా
- మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారు
- అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం



హైదరాబాద్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నానన్న - మిగతా3లో



## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!

- 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని నిర్ణయం
- ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం
- మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది
- ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం
- దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం'
- ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



## కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

- కాంగ్రెస్ నేతలపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారు
- గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు.
- బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు.
- బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం.



## నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

- నవ్‌సరి సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!
- నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి
- అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు
- మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉంది
- నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించింది

# నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన నవ్‌సరిలోని లఖ్‌పతి సోదరీమణులతో సమావేశమయ్యారు. నవ్‌సరిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి, నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. దీనికి ముందు, అతను ఓపెన్ జీప్‌లో హెలిప్యాడ్ నుండి దాదాపు 700 మీటర్ల రోడ్ షో చేయడం ద్వారా వేదిక వద్దకు చేరుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకే మహిళా పోలీసు సిబ్బందిని మాత్రమే భద్రతా సిబ్బందిగా నియమించారు. ఇది దేశంలోనే తొలిసారిగా జరుగుతోంది.

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని గర్వంగా చెప్పుకోగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నా జీవిత ఖాతాలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు ఉన్నాయి. ఈ ఆశీర్వాదాలు నిరంతరం పెరుగుతున్నాయి. అందుకే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని చెబుతున్నానని ప్రధాని స్పష్టం చేశారు.



బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, వారి ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు నేను మాతృశక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. గుజరాత్ సఫల్ - గుజరాత్ మైత్రి అనే రెండు పథకాలను ప్రధాని మోదీ ఇక్కడి నుంచి ప్రారంభించారు. అనేక పథకాల నుండి డబ్బును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం జరిగింది. దీనికి అభినందనలు తెలిపిన ప్రధాని మహిళలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించిందని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం రెండింటికీ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కోట్లాది మంది మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా వారి గౌరవాన్ని పెంచామన్నారు. కోట్లాది మంది మహిళలను వారి ఖాతాలను తెరవడం ద్వారా బ్యాంకింగ్‌కు అనుసంధానించామన్నారు. ఉజ్వల సిలిండర్లను అందించడం ద్వారా, మహిళలను పొగ వంటి సమస్యల నుండి రక్షించామని ప్రధాని మోదీ తెలిపారు. సామాజిక స్థాయిలో, ప్రభుత్వ స్థాయిలో, పెద్ద సంస్థలలో, మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అది రాజకీయ రంగం అయినా, క్రీడా రంగం అయినా, న్యాయవ్యవస్థ అయినా, పోలీసులైనా.. దేశంలోని ప్రతి రంగంలోనూ, ప్రతి కోణంలోనూ మహిళల జెండా ఎగురుతోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ఆత్మ గ్రామీణ భారతదేశంలో నివసిస్తుందని గాంధీజీ చెప్పేవారు అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. గ్రామీణ భారతంఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుందని దానికి మరో వాక్యాన్ని జోడిస్తున్నానన్నారు అందుకే ఎన్డీయే ప్రభుత్వం మహిళల హక్కులకు, మహిళలకు కొత్త అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని గుర్తు చేశారు.

# కర్నాటకలో ఇజ్రాయిలీ టూరిస్టు, మరో మహిళపై గ్యాంగ్ రేప్

బెంగుళూరు: కర్నాటకలో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారం జరిగింది. 27 ఏళ్ల ఇజ్రాయిల్ పర్యాటకులరాలితో పాటు ఓ హెూమ్‌స్టే ఓనర్‌పై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. కొప్పాల్‌లో ఉన్న తుంగభద్ర కెనాల్ వద్ద గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. దాడికి పాల్పడ్డ నిందితులు.. మహిళలతో కలిసి ఉన్న మరో ముగ్గుర్ని కాలువలోకి తోసివేశారు. అమెరికాకు చెందిన డేనియల్, మహారాష్ట్ర పర్యాటకుడు పంకజ్‌లు కాలువ నుంచి ప్రాణాలతో బయటకు వచ్చారు. అయితే ఒడిశాకు చెందిన బిబాష్ అనే వ్యక్తి ఆచూకీ లేదు. నిందితుల్ని త్వరలో అరెస్టు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. సామూహిక అత్యాచారానికి గురైన ఇద్దరు మహిళలు ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. డిన్నర్ చేసి తుంగభద్ర లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద విహారానికి వెళ్లిన సమయంలో బైక్‌పై వచ్చిన వ్యక్తులు తమపై దాడి చేసినట్లు హెూమ్‌స్టే ఓనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నది. పెట్రోల్ ఎక్కడ దొరుకుతుందని అడిగారని, ఆ తర్వాత డబ్బులు డిమాండ్ చేశారని చెప్పింది. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో, వాళ్లు పర్యాటకులపై దాడి చేశారని, మహిళల్ని రేప్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నేరానికి పాల్పడిన తర్వాత బైక్‌పై పారిపోయినట్లు చెప్పారు. పర్యాటకుల్లో ఇద్దరు విదేశీయులు



ఉన్నారని, దాంట్లో ఓ ఇజ్రాయిలీ మహిళ ఉన్నట్లు కొప్పాల్ ఎస్పీ రామ్ అరసిద్ది తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు డాగ్ స్క్వాడ్.. మిస్సింగ్ టూరిస్టు గురించి వెతుకుతున్నారు. అత్యాచారానికి గురైన మహిళలు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. వాళ్లను ప్రైవేటు ఆస్పత్రికి తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళలు ఇచ్చిన ఫిర్యాదు ధారంగా.. రేప్, గ్యాంగ్ రేప్, దొంగతనం కేసు బుక్ చేశారు. నిందితుల్ని గుర్తించామని, రెండు స్పెషల్ టీమ్స్ దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# 'అది ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ కాదు.. యుద్ధ విమానం'

**న్యూఢిల్లీ:** ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫ్-35 ఫైటర్ జెట్ విమానాలను భారత్ కు అమ్మడానికి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో అధునాతన ఐదో తరం ఎఫ్ 35 జెట్ విమానాలను భారత్ కు విక్రయించడానికి ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే ఈ ఒక్కో ఫైటర్ జెట్ విమానం విలువ 80 మిలియన్ డాలర్లు( సుమారు రూ. 680 కోట్లు) ఉంటుంది.

**ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వస్తువు కాదు..**

అయితే దీనిపై భారత ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఏపీ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా టుడే కాంక్లేవ్ లో ఏపీ సింగ్ మాట్లాడుతూ.. ఈ జెట్ ఫైటర్స్ ను పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అది ఏమీ మార్కెట్ కు ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వాషింగ్ మిషీన్, ఫ్రిడ్జ్ లాంటి కాదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం భారత్ కు అధునాతన యుద్ధ విమానాల ఆవశక్యత ఉందంటూనే, మనం వాటిని కొనుగోలు చేసే క్రమంలో టెక్నాలజీని అన్ని విధాలు పరిక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ ఒక జెట్ ఫైటర్ ను కొనుగోలు చేస్తున్నామంటే దాని




సామర్థ్యంతో పాటు దాని ఖరీదును కూడా బేరీజు వేసుకోవాలన్నారు. ఆ జుట్ ఫైటర్స్ ను కొనుగోలు చేయడానికి ఇంకా తమకే అమెరికా నుంచి ఆఫర్ ఏమీ రాలేదని, వచ్చినప్పుడు దానిపై సమ గ్రంగా పరిశీలన చేసిన నిర్ణయం తీసుకుంటామన్నారు

**మన దేశం నుంచి 2035లోనే..**

ప్రస్తుతం చైనా ఆరో జనరేషన్ యుద్ధ విమానాలను వాడటానికి సిద్ధమైన క్రమంలో మనం ఇంకా ఐదో జనరేషన్ ప్రోగ్రామ్ లో ఉన్నామన్నారు. మన దేశ ఐదవ తరం ఫైటర్ జెట్ ప్రోగ్రామ్? లో భాగంగా అడ్వాన్స్‌డ్ ఇండియా కాంబేట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, మన దేశం నుంచి అధునాతన యుద్ధ విమానం 2035లో అందుబాటులోకి రావచ్చని పేర్కొన్నారు. అప్పటివరకూ యుద్ధ విమానాలను బయట నుంచే తెచ్చుకోక తప్పదన్నారు. ప్రస్తుత తరుణంలో చైనా ఆరో తరం ఫైటర్ జెట్ ల వాడకానికి సిద్ధం కాగా, పాకిస్తాన్ ఎఫ్ 16 ఫైటర్ జెట్ ల కోసం అమెరికా నుంచి నిధులు సమకూరుస్తున్న తరుణంలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి న అవసరం ఉందని ఏపీ సింగ్ తేల్చి చెప్పారు

# కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

గాంధీనగర్: గుజరాత్‌లో కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ. గుజరాత్‌లో కొందరు కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ-టీమ్‌గా వ్యవహరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో రాహుల్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు. బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం. బీజేపీకి అనుకూలంగా ఉన్న ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. కాంగ్రెస్ పార్టీలో నేతలకు కొదవలేదు. తెలంగాణలో కాంగ్రెస్‌కు 22 శాతం ఓట్లు పెరిగాయి.. అసాధ్యం అనుకున్న చోట వారు సాధించి చూపించారు. గుజరాత్‌లో కూడా కాంగ్రెస్‌కు 40 శాతం ఓటు బ్యాంక్ ఉన్నది.. కానీ అందుకు భిన్నంగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్టను రోజురోజుకూ దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.. అందరూ పార్టీ లైన్‌లో ఉండి పనిచేయాల్సింది.. గీత దాటిన వారిపై వేటు వేయడానికి ఎంతో సమయం పట్టదు.. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. వైఖరి మార్చుకొని పార్టీ కోసం పనిచేయాలి. పీసీసీ నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే, గత 30 ఏళ్లుగా గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో లేదు. నేను ఇక్కడికి వచ్చిన ప్రతీసారీ 2007, 2012, 2017, 2022, 2027 అసెంబ్లీ



ఎన్నికల గురించి చర్చలు జరుగుతాయి. కానీ ప్రశ్న ఎన్నికల గురించి కాదు. మన బాధ్యతలను నెరవేర్చే వరకు గుజరాత్ ప్రజలు మనల్ని ఎన్నికల్లో గెలిపించరు. ప్రజల పట్ల మనం బాధ్యతతో ఉన్న రోజున వారే మనకు అధికారం ఇస్తారు అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## పాక్, ఆఫ్గన్‌లకు అమెరికా వెళ్లడం కష్టమే

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు. తాజాగా ట్రావెల్ బ్యాన్‌పైదృష్టి పెట్టారు.డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20, 2025న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన వలస విధానాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజాగా పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వ్యక్తులపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ బ్యాన్ వచ్చే వారం (అంటే మార్చి 10-16, 2025 మధ్య) అమలులోకి రావచ్చని సూచనలు ఉన్నాయి. ఈ నిషేధం దేశాల భద్రత, వీసా స్క్రీనింగ్రప్రక్రియలోని లోపాల ఆధారంగా రూపొందించబడుతోంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, స్టేట్, జస్టిస్, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మరియు నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగాలు మార్చి 12 నాటికి ట్రావెల్ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను సమర్పించాలని ఆదేశించింది.2017లో ట్రంప్ ఏడు ముస్లిం ఆధిపత్య దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్‌ను గుర్తు చేస్తూ, ఈ కొత్త బ్యాన్ కూడా ఇలాంటి ఉద్దేశంతోనే ఉండవచ్చు. ఆ బ్యాన్‌ను జో బైడెన్(ఏనీ ఃతిటవని)2021లో రద్దు చేశారు, కానీ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్ల యుద్ధంలో అమెరికాకు సహకరించిన లక్షలాది మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా స్పెషల్ ఇమ్మిగ్రంట్ వీసాల (ాఎఎ) కింద అమెరికాలో స్థిరపడేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ బ్యాన్ వారిని తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.ఆఫ్ఘనిస్తాన్పూర్తి ట్రావెల్ బ్యాన్ జాబితాలో చేరుతుందని తెలుస్తోంది. సుమారు 2,00,000 మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా ాఎఎ దరఖాస్తులతో ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇతర 90 దేశాల్లో చిక్కుకున్నారు. వీరిలో 20,000 మంది పాకిస్తాన్(లో ఉన్నారు. పాకిస్తాన్ కూడా ఈ జాబితాలో చేరే అవకాశం ఉంది. ఇది జరిగితే, పాకిస్తానీ పౌరులు అమెరికాకు ప్రయాణించలేరు. ఇందులో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వీసాదారులు కూడా ఉంటారు. ఈ బ్యాన్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు. కానీ ఇది త్వరలో అమలులోకి వస్తుందని విశ్వసనీయ వనరులు సూచిస్తున్నాయి.ప్రస్తుతానికి భారత్‌పై ఈ బ్యాన్ ప్రభావం ఉండదు, ఎందుకంటే ఈ చర్చలో భారత్ పేరు ఎక్కడా ప్రస్తావించబడలేదు. అయితే, భారతీయ విద్యార్థులు లేదా ఊ-1ః వీసాదారులు ఈ సమస్యను గమనిస్తున్నారు, ఎందుకంటే ట్రంప్ విధానాలు వలసలపై మొత్తం ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం బలంగా ఉంది. ఇది భద్రతా కారణాలు మరియు ట్రంప్ యొక్క వలస వ్యతిరేక విధానాల ఆధారంగా జరుగుతుంది. ఇది ఆ దేశాల పౌరులను, ముఖ్యంగా ఆఫ్ఘన్ రిఫ్యూజీలను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.

## చెస్ స్టార్ టు స్పేస్ సైంటిస్ట్.. మోదీ ఎక్స్ అకౌంట్‌లో వుమెన్ అచీవర్స్



న్యూఢిల్లీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌ను మహిళలు ఆపరేట్ చేస్తున్నారు. వుమెన్ అచీవర్స్ ఆ అకౌంట్‌లో పోస్టు చేస్తున్నారు. ఇండియన్ చెస్ గ్రాండ్‌మాస్టర్ ఆర్ వైశాలి, సైంటిస్టులు ఎలీనా మిశ్రా, షిల్పీ సోనీలు .. ప్రధాని మోదీ అకౌంట్ నుంచి ట్వీట్స్ చేశారు. ప్రధాని ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేయడం థ్రిల్‌గా ఉందని ఆ వుమెన్ అచీవర్స్ పేర్కొన్నారు. వనక్కం.. నేను వైశాలి.. ప్రధాని మోదీ సోషల్ మీడియా అకౌంట్‌ను ఆపరేట్ చేస్తున్నట్లు చెస్ క్రీడాకారిణి తెలిపారు. దేశం తరపున ఎన్నో టోర్నీలు ఆడానని, దాని పట్ల గర్వంగా ఉందన్నారు. ఆరేళ్ల ప్రాయం నుంచి చెస్ ఆడుతున్నట్లు చెప్పింది. లెర్నింగ్, థ్రిల్లింగ్, రివార్డింగ్ జర్నీలా ఉందని పేర్కొన్నది. యువ అమ్మాయిలకు ఆమె సందేశం ఇచ్చారు. ఎన్ని అవరోధాలు వచ్చినా.. కలలను వీడవద్దు అన్నారు. స్పేస్ టెక్నాలజీ, న్యూక్లియర్ టెక్నాలజీలనూ మహిళలు రాణిస్తున్నారు. భారతీయ యువ శాస్త్రవేత్తలు ఎలీనా మిశ్రా, షిల్పీ సోనీలు మోదీ అకౌంట్ నుంచి పోస్టు చేశారు. న్యూక్లియర్ సైంటిస్టు ఎలీనా, స్పేస్ సైంటిస్టు సోనీ కూడా వుమెన్స్ డే సందర్భంగా పోస్టు చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఇండియా కేంద్రంగా నిలుస్తుందన్నారు. సైన్స్ రంగంలోకి మరింత మంది మహిళలు రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!



**ఢిల్లీ:** మహిళా దినోత్సవం రోజున బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం ఆ రాష్ట్ర మహిళలకు తీపి కబురు అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా నెలకు రూ. 2,500 చొప్పున అందిస్తామని ఢిల్లీ సర్కార్ స్పష్టం చేసింది. 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని ఢిల్లీ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాబినెట్ భేటీలో మహిళలకు రూ. 2500 స్కీమ్‌కు ఆమోద ముద్ర పడింది. దీనిపై సీఎం రేఖా గుప్తా మాట్లాడుతూ.. ' ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం. మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం. దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం' అని ఆమె తెలిపారు. ఈ స్కీమ్ కోసం రూ. 5,100 కోట్ల బడ్జెట్ ను కేటాయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఇందుకోసం ఒక కమిటీని తన నేతృత్వంలోనే ఏర్పాటు చేసి మరీ పథకాన్ని అమలు చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకోసం ఒక వెబ్ పోర్టల్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని, ఈ పథకం కోసం రిజిస్ట్రేషన్లు అతి త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు రేఖా గుప్తా. మహిళా సమృద్ధి యోజనా పథకానికి ఆమోద ముద్ర పడింది. ఇందుకోసం పోర్టల్ త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తాం. ఇక్కడ నుంచి అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు సంబంధించిన వివరాలను పోర్టల్ పొందుపరుస్తాం. దీనికి ముగ్గురు మంత్రుల కమిటీ ఉంది. కపిల్ శర్మ, అశిష్ సూద్, పర్వేష్ వర్మలతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని మంత్రి మన్ జిందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు.

# రాష్ట్ర హక్కులపై ప్రతిపాదనలు

-మొదటిపేజీ తరువాయి

సరోవర్‌గా అభివృద్ధి చేయడం సహా పలు ప్రధాన అంశాలను అందులో పొందుపర్చారు. వీటికి కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసేలా తెలంగాణ ఎంపీలు పావులు కదపనున్నారు. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు కాగా.. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించినప్పటికీ ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా వారిద్దరూ హాజరు కాలేదు.

ఆ 28 అంశాలు ఇవే..

ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి

మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం

గోదావరి–మూసీ నది లింక్ ప్రాజెక్ట్, హైదరాబాద్ కోసం మురుగునీటి పారుదల మాస్టర్ ప్లాన్

వరంగల్ భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక, బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని డ్రై పోర్టు వరకూ గ్రీన్‌ఫీల్డ్ హైవే

ఎస్‌సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్, ఐపీఎస్ కేడర్ సమీక్ష

పీఎస్‌డీఎఫ్ కింద పథకాల మంజూరు, పీఎం కుసుమ్–ఏ, బీ, సీ కింద కేటాయింపు

తాడిచెర్ల బొగ్గు బ్లాక్–2 మైనింగ్ లీజు, వివిధ కార్పొరేషన్లు/ఎస్?పీవీల రుణ పునర్నిర్మాణం

వర్తించే ఇంటర్‌తో జీవోటిజీకి చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని విజ్ఞప్తి




ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కింద జీవోటిజీకి చెల్లించాల్సిన గ్రాంట్ విడుదల కోసం అభ్యర్థన

2014–15 ఆర్థిక సంవత్సరానికి సీఎస్ఎస్ నిధుల విడుదలలో లోపాన్ని సరిదిద్దమని అభ్యర్థన

ఏపీబిల్డింగ్, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక సంక్షేమ నిధిలో తెలంగాణకు వాటా కోసం నిధులను బదిలీ చేయాలని అభ్యర్థన

ఏపీ పవర్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన మొత్తానికి సంబంధించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, రాష్ట్రంలో రైళ్ల కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి

ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, వెనకబడిన ప్రాంతాలలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం

పీఎం మిత్రా పార్క్ పథకం కింద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు

అన్‌కవర్డ్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు

# అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ డుమ్మాపై సీతక్క ఫైర్

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపైఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు.

**ఏడాదిలోపే కోటీశ్వరులు అవుతారా?**

అలాగే మాజీ మంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావుల వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

**బీఆర్ఎస్.. మరీ ఇంత దిగజారిపోయిందా: అద్దంకి**

అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారు' అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.




# కొత్తగా కమలదండు!

-మొదటిపేజీ తరువాయి

8 సీట్లు గెలిచి చరిత్ర సృష్టించిన కమలం పార్టీ, తాజాగా 2 ఎమ్మెల్సీలను ఖాతాలో వేసుకోవటం కీలక పరిణామంగా మారింది. అంతేకాదు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు బూస్ట్ దొరికినట్లు అయింది. ఇక ఈ విజయంతో ఆ పార్టీ జాతీయ నాయకత్వానికి? తెలంగాణపై మరింత ఆశలు పెంచుకునేలా చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయింది. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని. గతంలో ఏ ప్రభుత్వం చేయని విదంగా తమ పాలన ఉందంటూ మంత్రులు, నేతలు చెబుతూ వస్తున్నారు. కట్ చేస్తే తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి షాకే తగిలింది. టీచర్ స్థానాలను పక్కనపెడితే గ్రాడ్యుయేట్ స్థానాన్ని అత్యంత సీరియస్ గా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని భావించింది. కానీ ఫలితం మాత్రం మరోలా వచ్చింది. పలువురు మంత్రులే కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించినప్పటికీ? సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని కోల్పోయింది. ఈ ఫలితాలతో ఓ రకంగా హస్తం పార్టీకి గట్టి షాకే తగిలినట్లు అయింది. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవటం కాంగ్రెస్ పార్టీకి కాస్త ఇబ్బందికరమైన పరిణామమనే చెప్పొచ్చు. వచ్చిన ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్నప్పటికీ పట్టభద్రులు తీర్పు మరోలా వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇస్తామని ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామని ప్రచారం చేసినప్పటికీ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిపాలైంది. దీని బట్టి చూస్తే క్షేత్రస్థాయిలో వారు అనుకున్నంత సానుకూలత కనిపించటం లేదన్న విషయం స్పష్టమవుతోంది. మూడో స్థానంలో నిలిచిన బీఎస్పీ అభ్యర్థికి భారీగా ఓట్లు వచ్చాయి. ఇందులో మెజార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లేనన్న అభిప్రాయం గట్టిగా వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన ప్రసన్న కుమార్(బీఎస్పీ) రెండో ప్లేస్ లో ఉంటే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కతో ఫలితం మరోలా ఉండేది. ఇది గనుక జరిగితే. అధికార పార్టీ మరింత ఉక్కిరిబిక్కిరి అయ్యేది. కీలకమైన స్థానిక సంస్థల సమయంలో తాజా ఫలితాలు మింగుడు పడని పరిస్థితికి తీసుకువచ్చాయి. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ రోజుల్లోనే ప్రతికూల ఫలితాలు రావటాన్ని ఆ పార్టీ అధినాయకత్వం గమనించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. పైపై ప్రచారాలు కాకుండా క్షేత్ర స్థాయిలోని పరిస్థితులను గమనించాలని అందుకు అనుగుణంగా అడుగులు వేస్తేనే అనుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేయలేదు. అయితే కాంగ్రెస్ కు కాకుండా పరోక్షంగా ఇతర అభ్యర్థులకు సహకరించిందన్న చర్చ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పిదం చేసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు క్యాష్ చేసుకుంటే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చే అవకాశం దక్కేదన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి ఉత్తర తెలంగాణ? బీఆర్ఎస్ కు ఆయువు పట్టు లాంటింది. కానీ గత కొంతకాలంగా ఇక్కడ పట్టు వీడుతోంది. కరీంనగర్ వంటి పార్లమెంట్ స్థానాన్ని వరుసగా రెండుసార్లు కోల్పోవాల్సిన పరిస్థితి కూడా వచ్చింది. ఇక ఇప్పటికే ఉత్తర తెలంగాణ పరిధిలో ఆరు ఎంపీలు, 7 ఎమ్మెల్యేలను గెలిచిన బీజేపీ తాజాగా రెండు ఎమ్మెల్సీలను కైవసం చేసుకుంది. తద్వారా తెలంగాణలో రోజురోజుకూ బలపడుతున్నామనే విషయాన్ని మరోసారి రుజువు చేసుకున్నట్లు అయింది. త్వరలోనే కొత్త అధ్యక్షుడిని నియమించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిగా ఫోకస్ పెట్టే అవకాశం కనిపిస్తోంది?! రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటి పరిస్థితులతో పోల్చితే? పార్లమెంట్ ఎన్నికల నాటికి పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్ కు 8 ఎంపీ సీట్లు మాత్రమే రాగా గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ 8 గెలుచుకుంది. ఇక బీఆర్ఎస్ ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే అంతా బాగుందన్న భావనలో ఉన్న అధికార పార్టీకి ఎమ్మెల్సీ ఫలితాలు షాక్ నిస్తే, బీజేపీకి మాత్రం మరింత స్పేస్ దొరికినట్లు అయింది. ఇక ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్. రెండు జాతీయ పార్టీలను కార్నర్ చేసే ప్రయత్నం చేసే పనిలోనే ఉంది?! స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని వచ్చేది తమ ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేస్తోంది!

## మహిళలు రాణించాలంటే చదువుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి.. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించామని వివరించారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని.. వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తారన్న భావనతో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అదానీ, అంబానీలతో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నామని తెలిపారు.

**అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం**

అదానీ, అంబానీలతో పోటీపడేలా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు రాణించాలంటే చదువుకోవాలని ఆయన పేర్కొన్నారు. కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో నూతన భవన నిర్మాణాలకు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐలమ్మ యూనివర్సిటీ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలతో పోటీ పడాలని ఆకాంక్షించారు. మహిళలకు అవకాశం లభిస్తే వారు తమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా 100 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి సోలార్ విద్యుత్ సరఫరా చేసే విధంగా మహిళా సంఘాలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు.

అంతకుముందు విశ్వవిద్యాలయంలో దర్బార్ హాల్‌ను సీఎం సందర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## కేంద్ర మంత్రికి పొన్నం ప్రభాకర్ లేఖ.. ఎందుకంటే



హైదరాబాద్: తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి లేఖ రాశారు. తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళతారని పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు. ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి రెండు సార్లు, గురువారం, ఆదివారం మాత్రమే రైలు వెళ్తుందన్నారు. ఆ ఎక్స్ ప్రెస్ రైలు తిరుపతి నుంచి కరీంనగర్‌కు బుధ, శనివారాల్లో బయలుదేరుతుందన్నారు. యూపీఏ హయాంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతికి వెళ్లడానికి వీలుగా ఈ రైలును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, ఈ క్రమంలో ఈ రైలు ప్రతిరోజు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి గత పదేళ్లుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు, స్థానిక ఎంపీ బండి సంజయ్‌కి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ లేఖలో పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా రైలును నడిపేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ ప్రభుత్వం మహిళల కంట కన్నీరు పెట్టిస్తోంది..బండి సంజయ్ ఫైర్

**హైదరాబాద్:** మహిళా సాధికారతను చేతల్లో చూపుతున్న మహనీయుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళలు శక్తి స్వరూపాలని అభివర్ణించారు. స్త్రీలను అత్యంత గౌరవిస్తూ అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. రాష్ట్రపతి, ఆర్థిక మంత్రిగా మహిళలకు బాధ్యతలు అప్పగించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. 'మహిళా శక్తి' అంటే పెద్దపెద్ద ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితమవడమా అని ప్రశ్నించారు. మహిళలకు ప్రతినెలా రూ.2500లు హామీ ఏమైందని రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయాయని బండి సంజయ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. బెల్టు షాపుల నిర్మూలన వాగ్దానం ఏమైందన్నారు. తెలంగాణ మహిళలు రాణిరుద్రమదేవి వారసులు అని బండి సంజయ్ కుమార్ కొనియాడారు. మహిళలను మభ్యపెట్టే పాలకులకు కర్రు కాల్చివాత పెట్టడం తథ్యమని హెచ్చరించారు. మహిళలు అంటే అమ్మవారి శక్తి స్వరూపాలు... సృష్టికి మూల కారకులు అని ప్రశంసలు కురిపించారు. కుటుంబాన్ని, సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సృష్టిలో ఏమీ ఆశించకుండా పిల్లల ఎదుగుదలకు జీవితాన్నే త్యాగం చేసేది తల్లి మాత్రమే అని చెప్పారు. అక్కా చెల్లెళ్ల రూపంలో, భార్యగా తోడునీడగా నిలిచేది స్త్రీ మూర్తులే అని చెప్పుకొచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు.

**బీజేపీ ప్రభుత్వంలో మహిళలకు చేయూత..**

'మహిళా దినోత్సవం నాడు మాత్రమే మహిళలను పొగిడి... ఆ తర్వాత వారిని విస్మరించే పార్టీ బీజేపీ కానే కాదు. స్త్రీలను లక్ష్మీ, సరస్వతి, దుర్గామాతగా పూజించే పార్టీ బీజేపీ. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును ఈ దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన పార్టీ బీజేపీ. ఏ మహిళల చేతిలో డబ్బు ఉందో ఆ కుటుంబం, ఆ దేశం సురక్షితంగా, ప్రగతి పథంలో నడుస్తుందని నమ్మి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆచరిస్తున్నారు. మహిళకు ఆర్థిక మంత్రి పగ్గాలు అప్పగించడంతో పాటు కేంద్ర కేబినెట్‌లో, ప్రభుత్వ పదవుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించారు. దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇళ్లను కట్టించి మహిళల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసి ఇంటి తాళాలు అప్పగించడంతోపాటు మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మించి మహిళలకు మోదీ అందజేయడానికి సిద్ధమయ్యారు. మహిళల పేరుతో ఎనిమిది కోట్ల కుటుంబాలకు నల్లా కనెక్షన్లు, ఇరవై ఐదు కోట్ల మంది స్త్రీలకు జన్ ధన్ బ్యాంక్ అకౌంట్లు, దాదాపు ఇరవై ఐదు కోట్ల మంది మహిళలకు 10 లక్షల కోట్ల రూపాయలను ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ఎలాంటి పూచికత్తు లేకుండా రుణాలిచ్చి నా అక్కా చెల్లెళ్లు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడేలా చేస్తూ మహిళా శక్తికి అసలైన నిర్వచనం చెబుతూ మహిళా సాధికారత అంటే ఏమిటో చేతల్లో చూపుతున్న మహనీయుడు మోదీ' అని బండి సంజయ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. 'దేశంలోని 11 కోట్ల మందికి ఉజ్వల కనెక్షన్లు అందించి కట్టెల పొయ్యి బాధ లేకుండా చేసి మోదీ మహిళల కంట కన్నీరు తుడిచారు. భేటీ బచావో.. భేటీ పడావో, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు. 'మహిళా శక్తి' అంటే మహిళా దినోత్సవం నాడే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పత్రికల్లో, టీవీల్లో పెద్ద పెద్ద ప్రకటనలిస్తూ ప్రచారం చేసుకోవడం కాదు. ఆచరణలో చూపాలి. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు ప్రతినెలా రూ.2500లు ఇస్తామన్నారు. 15 నెలలైనా నయాపైసా ఇవ్వలేదు. ప్రతి మహిళకు తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదు. బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి తగిన నిధులు ఖర్చు చేయడం లేదు. తెలంగాణలో మద్యం ఏరులై పారి మహిళల జీవితాలు ఛిద్రమవుతున్నా పట్టించుకోవడం లేదు. అధికారంలోకి వస్తే బెల్టు షాపులు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారు.

# సంపాదకీయం

## అంతరిక్ష సాగుకు సాంకేతిక ఆవశ్యకత

అండ, పిండ, బ్రహ్మాండంలో బ్రహ్మాండమే మానవ రూపం. మనిషి మేధస్సు ఈ అనంత విశ్వంలో అత్యంత సృజనాత్మకమైనది. విశ్వంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకుని సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొనే ఏకైక ప్రాణి మనిషి. ఈ భూలోకంలో అత్యంత ప్రావీణ్యుడిగా తననుతానూ మెరుగుపరుచుకుంటూ తన రోజువారీ సమస్యలపై నిరంతరం పరిశోధనల ద్వారా ఆధునిక జీవనంలోని సవాళ్ళను అధిగమిస్తూ ముందడుగు వేస్తున్నాడు. ఆదిమ మానవుడిగా కొండగుహల్లో నివసిస్తూ నేటి నవతర మానవునిగా అవతరించి, తన రూపాన్నిమరమనుషులుగా నిర్మించి ఇతర గ్రహాలకు పంపేంత జ్ఞానాన్ని సంపాదించిన అద్భుతమైన మేధావి మనిషి. మనిషి రాతి యుగంలో నుంచి జన సమూహాలుగా నివసిస్తూ స్థిర నివాసాలను ఏర్పరుచుకొని జీవనం కొనసాగిస్తూ పంటల పెంపకాన్ని మొదలుపెట్టాడు. అఖండ భారతదేశంలో సుమారుగా 7000 బిసి నుంచి పంటలను పెంపకాన్నీ మొదలుపెట్టారు. కాలక్రమేణా గ్రామాలుగా, పట్టణాలుగా విస్తరించి జనాభా పెరుగుదల మొదలైంది. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం 2050 నాటికి ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు పెరగనుంది. పెరుగుతున్న జనాభా ఆహార కొరతకు దారి తీస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 2023లో సుమారుగా 733 మిలియన్ల జనాభా ఆకలితో బాధపడుతున్నారు అనగా ప్రతి పది మందిలో ఒకరు ఆకలితో అల్లాడుతున్నారు (ఎస్ఓఎఫ్ఐ 2024). ఈ తరుణంలో పెరుగుతున్న జనాభా ఆహార కొరతను ఎదుర్కోవాలంటే వ్యవసాయ రంగంలో నూతన అడుగులు వేయాలి.వ్యవసాయ రంగం క్లిష్టమైనది, దాన్ని ఆధునీకరించడానికి అందులోని విభిన్న విభాగాలు, పద్ధతులను అధునాతన సాంకేతిక విధానాలను జోడించి ముందుకు సాగాలి. అందులో భాగంగా వ్యవసాయాన్ని అంతరిక్షంలోని ప్రయోగాలతో అనుసంధానం చేయడం వల్ల వ్యవసాయం మరింత మెరుగుపరచవచ్చు. అంతరిక్ష పరిశోధనలు సాగుకు జోడించడం వల్ల ముఖ్యంగా రెండు విధాలుగా ఉపయోగపడుతుంది. అందులో ఒకటి భూతలంలో కచ్చితమైన వ్యవసాయాన్ని సాధించవచ్చు. ఇంకా రెండవది భూఉపరితం వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా అంతరిక్షంలో సాగును చేపట్టడం. ఇందులో మొదటిది ప్రస్తుత కాలానికి సంబంధించినది కాగా, రెండోది భవిష్యత్తరాలకు సంబంధించింది. ప్రస్తుతం మన దేశంలో అంతరిక్షలోని రిసోర్స్ శాట్- 2, రిసోర్స్ శాట్- 2ఎ, రిసాట్-, రిసాట్ - 1ఎ, హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, కార్టోశాట్- 1, కల్పన- 1, ఇన్సాట్- 3డి, ఇన్సాట్- 3డిఆర్ మొదలగు ఉపగ్రహాలను ఉపయోగించి పంట విస్తీర్ణం, దిగుబడి, ఉత్పత్తిలను అంచనా వేయడానికి, ప్రాథమిక నేల సమాచారాన్ని, పంట బీమా అందించడానికి, పంట వ్యవస్థ అధ్యయనాలు లాంటి అనేక అంశాలకు సంబంధించిన సేవలు భూనిధి, భువన్ పోర్టల్స్ ద్వారా ఉపగ్రహ డేటాను ఉచితంగా వివిధ రకాల వాటాదారులు అందిస్తూ వ్యవసాయానికి తోడ్పడుతున్నాయి. అంతేకాకుండా, ప్రత్యేకంగా వ్యవసాయ రంగానికి సంబంధించి నూతనంగా 2024 లో ఏర్పరిచిన డిజిటల్ జియో-స్పేషియల్ ప్లాట్ ఫామ్ అయినా కృషి -నిర్ణయ మద్దతు వ్యవస్థ ద్వారా ఉపగ్రహ చిత్రాలు, వాతావరణ సమాచారం, భూగర్భ జలమట్టాలు, నేల ఆరోగ్య సమాచారం, వాతావరణ నమూనాలు, నేల పరిస్థితులు, పంట ఆరోగ్యం, పంట విస్తీర్ణం వంటి సమగ్ర డేటాను, ఎప్పుడైనా, ఎక్కడి నుండైనా సులభంగా పొందే విధంగా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వాటాదారులకు, రైతుల ఉపయోగపడనుంది. అయితే ప్రస్తుతం ఉన్న ఉపగ్రహాల వల్ల భారత దేశ వ్యవసాయ ప్రాంతాన్ని నిత్యం నిఘా వుంచడానికి సాధ్యపడదని, అదే విధంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న రిమోట్ సెన్సింగ్ డేటాను వ్యవసాయానికి తక్కువ వినియోగం జరుగుతున్నదని మాజీ ఇస్రో చైర్మన్ డా. సోమనాథ్ ఒక ముఖాముఖిలో కార్యక్రమంలో పేర్కొన్నారు. అంతేకాకుండా దేశం మొత్తం వ్యవసాయ ప్రాంతాన్ని కవర్ చేయడానికి కనీసం రెండు ప్రత్యేక ఉపగ్రహాలు అవసరమని అభిప్రాయపడ్డారు.ఇంకా రెండవ అంశం గ్రహాంతర వ్యవసాయం, మానవ కార్యకలాపాల వల్ల భూమి మీద సహజ వనరులు తగ్గి భూమి జీవసామర్థ్యం తక్కువై మనిషి మనుగడకు కష్టతరమవుతుంది. గ్లోబల్ ఫుట్ప్రింట్ నెట్వర్క్ ప్రకారం మానవులు 1.7 భూమి వనరులను ఉపయోగిస్తున్నారు అంటే మనిషి మనుగడకు సుమారుగా 1.7 భూగోళాలు అవసరం. ఇది ఇలాగే కొనసాగితే 2050 నాటికి మనిషి మనుగడకు 3 భూగోళాలు ఉత్పత్తి చేసే వనరులు అవసరమని అంచనా. భూసహజ వనరులలో మార్పులు, సమతుల్యత దెబ్బతినడం వల్ల భూమి ప్రారంభ దశ నుండి సుమారుగా ఐదుసార్లు భూమి మీద జీవులు సామూహికంగా అంతరించిపోయాయని శాస్త్రవేత్తల అంచనా.మానవ కార్యకలాపాల వల్ల భవిష్యత్లో ఏనాడైనా ఆరవసారి సామూహికంగా అంతరించిపోయే అవకాశం వుందని నిపుణుల అంచనా. భవిష్యత్లో భూమి మీద ఉన్న జీవులు సామూహికంగా అంతరించిపోవడానికి కారణం ఒక మహమ్మారి, వాతావరణ మార్పులు, ఒక పెద్ద గ్రహశకలం భూమిని ఢీకొనడం లాంటి కారణాల వల్లకావచ్చు. ఈ నేపథ్యంలో మనిషి మనుగడకు మరొక ఆవాస, నివాస యోగ్యమైన ప్రదేశం అవసరం. అనేక పరిశోధనల ద్వారా అంగారక గ్రహం, చంద్రుని వాతావరణం భూవాతావరణానికి దగ్గర పోలికలున్నాయి తేలింది. ఈ నేపథ్యంలో గత డిసెంబర్ 30వ తారీఖున భారతీయ అంతరిక్ష పరిశోధన స్థానం పిఎస్ఎల్వి- సి60 రాకెట్ ద్వారా రోదసిలో వ్యోమనౌకల అనుసంధానం చేయడానికి గాను స్పేస్ డాకింగ్ ఎక్స్పెరిమెంట్ను చేపట్టింది. అందులో నాల్గవ దశ అయినా పిఎస్ఎల్వి ఆర్బిటల్ ఎక్స్పెరిమెంట్ మోడ్యూల్- 4 (పిఒఇఎం-4)లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం రూపొందించిన క్రాప్స్ (కాంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటాల్ ప్లాంట్ స్టడీస్) అనే చిన్న పెట్టెలో 8 అలసంద (బొబ్బర్లు) గింజలను ఉంచి సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో రెండు ఆకుల దశవరకు పెంచారు. అదే విధంగా అమిటీ విశ్వవిద్యాలయం నిర్మించిన అమిటీ ప్లాంట్ ఎక్స్పెరిమెంటల్ మాడ్యూల్స్ ఇన్ స్పేస్ (ఎపిఇఎంఎస్) పేలోడ్లో పాలకూర కణజాలం వృద్ధి చెందడంతో అంతరిక్షంలో సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల సాగుకు చేపట్టిన పరిశోధనలు విజయవంతమయ్యాయి. ఈ రెండు ప్రయోగాలు భారతీయ గ్రహాంతర వ్యవసాయానికి చారిత్రాత్మక మైలు రాయిగా నిలిచాయి. ఈ ప్రయోగాల వల్ల భవిషత్లో నిర్మించబోయే భారతీయ అంతరిక్ష కేంద్రనికి తొలి అడుగులుగా పరిగణించవచ్చు. మొక్కలను అంతరిక్షంలో పెంచడం వల్ల వ్యోమగాముల దీర్ఘకాలం అంతరిక్షంలో వుండి పరిశోధనలు చేయడానికి వీలవుతుంది. అదే విధంగా అంతరిక్షంలో స్థిర నివాసాల అధ్యయనానికి తోడ్పడుతుంది. ప్రస్తుతం రెండు అంతరిక్ష కేంద్రాలు క్రియాశీలకంగా ఉన్నాయి. అందులో ఒకటి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కాగా, రెండోది చైనా టియాంగాంగ్ అంతరిక్ష కేంద్రం. ఈ రెండింటిలోనూ సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో మొక్కల పెరుగుదల సౌకర్యాలు వున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అత్యాధునికమైన జీవపరిశోధన డబ్బాలు, కూరగాయల ఉత్పత్తి వ్యవస్థ, పెట్రి డిష్ ఫిక్సేషన్ యూనిట్, మొక్కల ప్రయోగ విభాగం/ కణ జీవశాస్త్రం ప్రయోగ సౌకర్యం, అధునాతన మొక్కల నివాసం లాంటి వసతులు ఉన్నాయి. ఇప్పటివరకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పాలకూర, క్యాబేజీ, ఆవాలు, అరబిడోప్సిస్ మొదలగు మొక్కలను విజయవంతంగా పెంచారు. భారతదేశం చేపట్టిన చంద్రయాన్ 1 పరిశోధన వల్ల చంద్రుని పై నీటి ఆనవాళ్లు, చంద్రయాన్- 3 కాలు మోపిన ప్రదేశంలో అన్ని రకాల ప్రధాన మూలకాలు, అనేక తక్కువ ప్రధానమైన మూలకాలున్నాయని నిర్ధారించింది. వ్యవసాయ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగించాలని ఆశిస్తూ, అంతేకాకుండా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి పరిధిలో ప్రత్యేకంగా అంతరిక్షంలో సాగుపై అధ్యయనానికి జాతీయ స్థాయిలో ఒక పరిశోధన సంస్థను లేదా కేంద్రాన్ని ఏర్పాటు చేసి దేశ రైతు సాగుకి తోడ్పడాలని కోరుకుందాం.

# ఆంధ్రా ఫ్రాయిడ్ అన్నపురెడ్డి



కష్టాలు, కన్నీళ్ల మధ్య గడిపిన బాల్యం ఆయనది. కుల వివక్షతో కలిచి వేయబడ్డ సున్నిత మనసు ఆయనది. తండ్రి నిర్లక్ష్యానికి గురై, బడికెళ్లాల్సిన వయసులో గొడ్లను కాయడానికే పరిమితమై, ఒక బాలుని సగం విరిగిన పలక ముక్క పొంది, పాఠశాలలో అడుగుపెట్టిన ఆయన ఆ తర్వాత కాలంలో విద్యా ధికుడై మనస్తతత్వ శాస్త్రంపై, బౌద్ధధమ్మంపై ఎన్నో ప్రామాణికమైన గ్రంథాలు విరచించిన ప్రతిభా శాలిగా నిలిచారు. ఎంతో మందికి విజ్ఞానపు వెలుగులు అందించారు. పదహారేళ్ల సుదీర్ఘకాలం మిసిమి పత్రికకు సంపాదకునిగా పని చేశారు. ఒక మనో విజ్ఞాన శాస్త్ర వేత్తగా, సామాజిక శాస్త్రవేత్తగా, విశ్లేషకునిగా, బౌద్ధ తత్వవేత్తగా, సాహిత్య విమర్శకునిగా, భాషా శాస్త్రవేత్తగా, అనువాదకునిగా, సంపాదకునిగా... లోతైన అంతర దృష్టినీ, పాండిత్యాన్నీ కలిగిన వ్యక్తిగా పేరెన్నిక గన్నారు. ఆయనే "ఆంధ్రా కార్ల్ మార్క్స్" గా గుర్తింపును పొందిన అన్నపురెడ్డి. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా తూములూరు గ్రామంలో అన్నపరెడ్డి తన అమ్మమ్మ గారింట్లో 1933, ఫిబ్రవరి 22న పుట్టారు. తల్లి గోవిందమ్మ, తండ్రి అప్పిరెడ్డి. అన్నపరెడ్డి ఏడాది బిడ్డగా ఉన్నప్పుడే అతని తల్లిని ఆత్మ కూరులో ఉన్న తన ఇంటి నుంచి తండ్రి వెళ్లగొట్టాడు. దాంతో ఆమె నిస్సహాయస్థితిలో అన్నపరెడ్డిని చంక నెత్తుకుని పుట్టిల్లు చేరి, తల్లీ తండ్రీ తానై, అన్నపరెడ్డిని పెంచింది. నిరుపేద కుటుంబం రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితి. ఎన్నోరకాల ఈసడింపుల మధ్య బాల్యం సాగింది. నాలుగైదేళ్ల వయసులోనే గొడ్లకాపరిగా జీవితం మొదలైంది. నెలకు రెండు రూపాయలొచ్చే గొడ్లకాపరి పనిలో అన్నపరెడ్డి ఉండి పోవడంతో అతని చదువు గురించి ఎవరూ పట్టించు కోలేదు. రోజుకు ఒక అణా (రూపాయిలో 16వ వంతు)కి కూలీకి వెళ్లే మా అమ్మ, ఒక కాణీ (రూపాయిలో 64వ వంతు) పెట్టి పలక కాని బడికి పంపలేక పోయింది. ఆమె నిరక్షరి కావటంతో నన్ను బడికి పంపాలనే ఆలోచనా ఆమెకు పొడమలేదు. పక్కింటి పిల్లవాని పెద్ద పలక పగిలి రెండు చెక్కలైతే... ఒక చెక్క నాకిచ్చి వాడు నన్నా బడికి వాడు నన్ను ఆ బడికి తీకు పోయిన సంఘటన జీవితంలో మరిచి పోలేనేదని ఒక సందర్భంలో పేర్కొన్నారు. సమాజంలో కుల, మతాలు అంటే ఏమిటో తెలియని రోజుల్లోనే చిన్ననాడే అన్నపరెడ్డికి కుల వివక్ష ఎదురైంది. ఎప్పుడూఎవరి జీవితమూ పూల బాట కాదు. అలాగని ముళ్లబాటా కాదు అని ఆయన నమ్మేవారు. బాల్యం నుంచీ ఎదురైన ఎన్నో జీవితానుభవాలు అన్నపరెడ్డిలో ఆలోచనా వికాసానికి పునాదులు వేశాయి. అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రముఖ రచయిత, తత్త్వవేత్త, అధ్యాపకుడు, సంపాదకుడు, బౌద్ధమతావలంబి.ఫ్రాయిడ్ను తెలుగు చేసిన వాడిగా, 'మిసిమి' సంపాదకుడిగా, బౌద్ధ రచనల మీద విశేష కృషి చేసి తన పేరునే అన్నపరెడ్డి బుద్ధ ఘోషు డుగా మార్చుకున్న 'కళారత్న', 'బౌద్ధరత్న', 'సద్ధర్మ మహోపా ధ్యాయ' అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి. అయన 1933, ఫిబ్రవరి 22వ తేదీ మహాశివరాత్రి నాడు, గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం తూము లూరు గ్రామంలో జన్మించారు. విద్యాభ్యాసం కొల్లిపర హైస్కూల్లో, గుంటూరు హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయం వాల్తేరులలో గడచింది. తెనాలిలోని వి.యస్. ఆర్. కళాశాల, వి.యస్.ఆర్ %ు% యన్.వి.ఆర్. కళాశాల, గుంటూరు లోని జె.కె.సీ. కళాశాలలో 1957 నుండి 1991 వరకు అధ్యాపకుడి గా సామాజిక శాస్త్రాలను బోధిం చారు. ఆ తరువాత వడ్లమూడి లోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో కొంతకాలం పనిచేశారు. 'మిసిమి' మాసపత్రిక సంపాదకునిగా 1996 -2011ల మధ్య వ్యవహరించారు. అన్నపరెడ్డి తాము అధ్యయనం చేసిన అంశాలపై విస్తృతంగా రచనలు చేశారు. మొత్తం 83 గ్రంథాలు, 16 వేల పుటల్లో అవి పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో పలు పుస్తకాలు పదుల సంఖ్యలో పునర్ముద్రణలు పొందాయి. పలు విశ్వ విద్యాల యాల్లో పాఠ్య పుస్తకాలుగా, రిఫరెన్స్ గ్రంథాలుగా ఉన్నాయి. బౌద్ధాన్ని కూలంకషంగా అధ్యయనం చేసిన ఆయన తన జీవితాచరణని బౌద్ధానికే పూర్తిగా అంకితం చేశారు. 1988లో రాసిన 'మానవీయ బుద్ధ' పుస్తకం మొదలుకుని, కొన్ని నెలల కిందట వెలువడిన 'అంగుత్తర నికాయం' సంపుటాల వరకూ ఆయన రాసినన్ని బౌద్ధ గ్రంథాలు దేశంలోనే ఇంకే భాషలో కూడా ఎవరూ రాయలేక పోవడం విశేషం. అన్నపరెడ్డి తన స్వీయ చరిత్రను 'అనాత్మవాది ఆత్మకథ (అలాత చక్ర)' పేరుతో రాశారు. శాంతియుత సమాజానికి బుద్ధుని బోధనలే శరణ్యమని ఆయన చెప్పే వారు. బౌద్ధమతం అవలంబించిన తర్వాత అయన "అన్నపరెడ్డి బుద్ధఘోషుడు" అనే పేరుతో కూడా రచనలు చేశారు. ఇతనికి "బుద్ధరత్న", "సద్ధర్మ మహోపా ధ్యాయ" అనే బిరుదులు ఉన్నా యి. మొత్తం 75కు పైగా రచనలు చేశారు. విశాఖలో డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తార్కిక ఆలోచన లను పంచుకున్నారు. చదువు పూర్తయ్యాక తెనాలిలోని వియస్ఆర్ కాలేజీలో తర్కశాస్త్ర అధ్యాపకునిగా ఉద్యోగంలో చేరారు. అక్కడే ప్రముఖ రచయిత, విద్యావేత్త జివి కృష్ణారావుతో పరిచయం, స్నేహం అతనికి పెంపొందాయి. తనలోని సృజనాత్మకతకు ఆయనే ప్రేరణ అంటారు అన్నపరెడ్డి. బాల్య, కౌమారదశల్లో ఎదురైన సమాజ అసమానతలు, అవమానాలు అన్నపరెడ్డిని హేతువాదం వైపు నడిపించాయి. త్రిపురనేని రామస్వామి రాసిన శంభూక వధ, యథార్థ రామాయ ణం, యథార్థ ప్రహ్లాద చరిత్ర, సూత పురాణం వంటివాటిని అన్నపరెడ్డి అధ్యయనం చేశారు. ఊరి రచ్చబండ మీద చెప్పే పురాణ ప్రసంగాలకు అడ్డుతగిలి, హేతు దృష్టితో ప్రశ్నలు వేసేవారు. అలా హేతు వాదినయ్యాను, నాస్తికుడిని అయ్యాను. ఈ రెండింటితో పాటు తరవాత బుద్ధుడు వచ్చి, నన్ను ఆనుభవిక వాదినీ, మానవతా వాదినీ చేసాడని ఆయన పేర్కొన్నారు.. చదువుకునే రోజుల్లోనే సిగ్మండ్ ఫ్రాయిడ్ సిద్ధాంతాలపై నిశితంగా అధ్యయనం చేశారు. మనో విజ్ఞాన శాస్త్రాన్ని అవపోశన పట్టారు. కాలేజీ మాగజైన్కు 'ఫ్రాయిడిన్ థియరీ ఆఫ్ సెక్సువా లిటీ' అనే వ్యాసాన్ని రాశారు. ఇది పలువురి ప్రశంసలందు కున్నారు. సహాధ్యా యిలు ఆయన్ని 'ఆంధ్రా ఫ్రాయిడ్' అని పిలవడం ప్రారంభించారు. అయితే తన అధ్యయనాన్ని అన్నపరెడ్డి అక్కడితో ఆపలేదు. ఆ ప్రేరణతోనే 'స్వప్న సందేశం' అనే పుస్తకాన్ని రాశారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కలలకు అర్థం చెప్పడం ఎలా? నాగరికత దాని అపశృ తులు, మనసు-మర్మం, మనసు గతినే మార్చిన ఫ్రాయిడ్..' తదితర పుస్తకాలను రాశారు. "నా ఉద్దేశంలో చాలామంది రచయితలు - అందరూ అని అనను - గానుగెద్దు పోకడలనే పోతున్నారు రోకంటి పాట పాడుతున్నారు. తమ స్వతంత్ర విచార ధారను సాగించలేక పోతు న్నారు. మౌలిక ప్రశ్నలను లేవనెత్త సాహసించలేక పోతున్నారు. బ్రతుకు వెనుక దాగివున్న రహస్య సూత్రం ఏమిటి?... ఏ రచయితా ఆలోచించడం లేదు"...అని అభిప్రాయాన్ని పదేపదే వ్యక్తం చేస్తుండే వారు. అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(84) 2021 మార్చి 9న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# లోపభూయిష్ట ఔషధ తయారీ!

భారత్ నుంచి వచ్చే ఫార్మాస్యూటికల్స్తో సహా అనేక కేటగిరీల దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం అనేక ప్రకంపనలకు దారితీస్తోంది. ఇలాంటి ప్రతీకార సుంకాలవల్ల భారత్లోని ఫార్మారంగానికి ఎదురయ్యే సమస్యలు ఎలా ఉన్నా అమెరికా ఆరోగ్య భద్రతా వ్యవస్థకే ఎక్కువ నష్టం కలుగుతుందని అనేక మంది నిపుణులు ఉదహరిస్తున్నారు. భారత్నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తుల్లో జనరిక్, భారీ డ్రగ్స్, వ్యాక్సిన్లు, కేన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమయ్యే బయోసిమిలర్స్ ఉంటాయి. అమెరికాలో ప్రిస్క్రైబ్ చేసిన సగానికి మించి జనరిక్ ఔషధాలు భారత్నుంచి ఎగుమతి అవుతున్నవే. భారత్, చైనా నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే అతి చవకైన జనరిక్ ఔషధాలవల్ల అమెరికా ఆరోగ్యభద్రతా వ్యవస్థ 2022లో 408 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేయగలిగింది. భారత్కు చెందిన 50 బిలియన్ డాలర్ల ఫార్మా పరిశ్రమకు చెందిన సగానికి సగం ఎగుమతులు ప్రపంచం మొత్తం ఎగుమతుల్లో మూడో స్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ నుంచి దిగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు విధించడం కేవలం భారత ఔషధ కంపెనీలకే కాదు, అమెరికా ప్రజారోగ్య వ్యవస్థపై కూడా తీవ్ర పరిణామాల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ పరిస్థితుల్లో భారత ఫార్మారంగం తాను ఉత్పత్తి చేసే ఔషధాల నాణ్యతలో ఎలాంటి కళంకం లేకుండా ఉన్నత ప్రమాణాలు పాటించవలసి ఉంది. గతంలో భారత్లో తయారైన ఔషధాలు రోగులపై దుష్పరిణామాలు కలిగిస్తున్నాయని విదేశాల్లో చెడ్డపేరు తీసుకొచ్చిన సంఘటనలు జరిగాయి.

కామెరాన్, గాంబియా, ఉజ్బెకిస్థాన్ దేశాల్లో పిల్లల మరణాలకు భారత్ నుంచి వచ్చిన ఔషధాల వాడకమే కారణమైందన్న అప్రతిష్ఠ వచ్చింది. గాంబియాలో దగ్గు, జలుబునుంచి ఉపశమనం పొందడానికి వాడే సిరప్లతో 66 మంది చిన్నారులు మృత్యువాతపడడం సంచలనం కలిగించింది. భారత్లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్లే చిన్నారులను బలి తీసుకున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ సిరప్ల వల్లనే అనేక మంది కిడ్నీలు దెబ్బతిన్నాయని పేర్కొంది. అంతేకాదు ఈ మందుల దుష్ఫలితాలపై ఇతర దేశాలను కూడా హెచ్చరించింది. భారత్లోని హర్యానాలో మైడెన్ ఫార్మా స్యూటికల్స్ తయారు చేసిన సిరప్లే చిన్నారులను బలిగొన్నాయని సాక్షాత్తు ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ వెల్లడించడం చెప్పుకోతగ్గది. దీనిపై ఆనాడు భారత ప్రభుత్వం దర్యాప్తు చేపట్టి చిన్నారుల మృతికి కారణమైన సిరప్లను ఆ సంస్థ అసలు భారత్లోనే విక్రయించలేదని, కేవలం విదేశాలకు ఎగుమతి చేయడానికే తయారు చేశారని ప్రకటించింది. దీన్ని బట్టి విదేశాలకు భారత్ నుంచి ఎగుమతి అవుతున్న ఔషధాల్లో నాణ్యత ఎంత లోపభూయిష్టంగా ఉంటోందో వెల్లడవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్లో ఔషధాల తయారీ నాణ్యతపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ట్రంప్ విధించిన 25% టారిఫ్ల ప్రభావ అవకాశాలను దేశీయ ఔషధ పరిశ్రమ అర్థం చేసుకుంటున్న తరుణంలోనే మరో కళంకం తెరపైకి వచ్చింది. ముంబై కేంద్రంగా ఉన్న ఏవియో ఫార్మాస్యూటికల్స్ విదేశాల్లో అక్రమంగా ఔషధాలను విక్రయిస్తోందని బయటపడడం, దీనిపై దర్యాప్తు ప్రారంభం కావడం ఆలోచించవలసిన అంశం. ఈ కంపెనీ పశ్చిమాఫ్రికా దేశాల్లో తమకు విక్రయించే లైసెన్సు లేకున్నా ఓపియాయిడ్స్ (నల్లమందు గసగసాల మొక్కలో లభించే సహజ పదార్థాల నుంచి ఉత్పన్నమయ్యే ఔషధాలు)ను ఎగుమతి చేస్తున్నట్టు బిబిసి పరిశోధనలో బయటపడింది.ఈ నివేదికతో నైజీరియా, ఘనా, కోటే డి ఐవోయిర్ తదితర దేశాల ప్రజారోగ్యవ్యవస్థల్లో ఆందోళన చెలరేగింది. ఏవియో సంస్థ టాపెంటాడోల్ అనే స్ట్రాంగ్ ఓపియాయిడ్తో, కండరాల సడలింపునకు వాడే ఔషధం కారిసోప్రోడాల్తో కలిపి తయారు చేస్తున్నట్టు బయటపడింది. ఈ మాత్రల దిగుమతులను నైజీరియా 2018లో నిషేధించిన తరువాత భారత్లో కూడా దీనిపై నియంత్రణ చర్యలు మరింత కఠినతరం చేశారు. అన్ని రకాల అనుమతులు లేని టాపెంటాడోల్, కారిసోప్రోడాల్ కాంబినేషన్ల ఎగుమతులకు క్లియరెన్స్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 21న ఇండియా డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఉపసంహరించింది. అనేక సంవత్సరాలుగా భారత్లో తయారవుతున్న ఔషధాలు విషపూరితమని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అభ్యంతరాలు చెప్పడంతో విదేశాల్లో తిరస్కారం ఎదురైంది.ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, సమగ్రత లోపించిన డేటా, నిబంధనల ఉల్లంఘన ఫలితంగా ఔషధ ఉత్పతులు చెల్లుబాటు కావడంలేదు.



# శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి రథ చక్రాలకు విరాళం అందజేత



### ఉప్పల చారి ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామంలో త్వరలో నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నూతన రథ చక్రాల ఏర్పాటు కొరకు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ద్వారా తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అనుచరుడు మార్చ శేఖర్, తనవంతు 25000 రూపాయలు విరాళంగా గ్రామ పెద్దలకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి, భారతమ్మ, విటలయ్య గౌడ్, బొప్పిడి సత్తయ్య, జనార్ధన్ గౌడ్, కుమ్మరి బాలకృష్ణ, రాములు పంతులు, కుమ్మరి పవన్, మల్లేష్ యాదవ్, దైవజనం గౌడ్, ఎర్ర రమేష్, మార్చే శీను,పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల మా గ్రామానికి చెందిన జంగారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు కంకల శ్రీశైలం కమిటీ సభ్యులు కలసి 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలు పోసే ప్రతి ప్రొడ్యూసర్ కు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ చైర్మన్లు తలసాని కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, శశి రెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, డైరెక్టర్లు మల్లారెడ్డి, ఆవ రామచంద్రయ్య, యాదగిరి, ఆవ రవి, కంకల జంగయ్య, వెంకటయ్య,జక్కుల జంగయ్య,అమృత, జగన్మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, యాదగిరిరెడ్డి, నాయకులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేటి సమాజంలో మనిషి ప్రశాంతంగా జీవించాలి అంటే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన తప్పనిసరి అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని హనుమస్పల్లి హనుమాన్ దేవాలయంలో ప్రతి రెండో శనివారం సత్యనారాయణ రథోత్సవం జరుగుతుంది. ఈ రెండో శనివారం అశోక బిల్డర్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి సత్యనారాయణ రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్ తోపాటు స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అశోక బిల్డర్స్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి డైరెక్టర్ సేవ్య నాయక్ గిరిజన నాయకుడు హన్మ నాయక్ తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్ నాయకులు శంకర్ సక్రు మోహన్ శ్రీను జే డి ఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ కృష్ణయ్య రాజు గౌడ్ శ్రీరాములు రామకృష్ణ జగన్ పవన్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కల్కిదొన గోపాలస్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలి

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామం కల్కిదొన గోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈసందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సు%శీ%కి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పై ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో.ఐక్యత ఫౌండేషన్సభ్యులునరేందర్ గౌడ్, రఘు,మల్లయ్య, కొండల్ రెడ్డి,శేఖర్,గణేష్, శ్రీపతి, శ్రీను,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కుటుంబానికి కాదు దేశానికే వెన్ను మూక

### కెజిబివి కాలేజీలో ఘనంగ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని కె జి బి వి కళాశాలలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 2,00,000/-రెండు లక్షలతోకలశాల విద్యార్థినులకు రిసబుల్ శనిటేసరీ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది.యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతాఅంటూ మహిళా మూర్తులందరికి అంటూ అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ,స్త్రీ ఎక్కడ గౌరవించ బడుతుందో అక్కడ దేవతలను పూజించినట్లేననిమహిళలు కుటుంబాలకే కాదు,దేశానికి వెన్నెముక లాంటి వారని.సమాజాన్ని తీర్చి దిద్దడంలో,అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో మహిళల బలం,సహనం,శక్తిని అంతర్జాతీయ మహిళా దినోత్సవం కీర్తిస్తుందని పేర్కొంటూ,మహిళలుకుటుంబాలకే కాదు, ఎదుగుతున్న దేశానికి కూడా వెన్నెముక వంటి వారని అభివర్ణించారు,మహిళల గొప్పతనాన్ని గుర్తిద్దామని,వారికి మద్దతుగా నిలబడి,వారి కలలకు చేయూతనిద్దామని,వారికి నిజమైన గౌరవాన్ని అందిద్దాం అని పేర్కొన్నారు,ఇవాళ ఒక్కరోజే కాదు ప్రతి రోజూ కూడా మహిళలు గౌరవించు కుందామని అని ఈ సంధర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తో పాటు కల్వకుర్తి సివిల్ కోర్టు సీనియర్ జడ్జి శ్రీదేవి, మరియు జూనియర్ జడ్జి కావ్య , మాట్లాడుతూ, ఇంత మంచి కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున సహకరిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,మహిళను ఉద్దేశించి వారి విలువైన సందేశాన్ని పంచుకున్నారు.మానవత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య విద్యార్థినుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వారికి ఎంతో విలువైన సూచనలు ఇచ్చి,ముందుండి ఈ కార్యక్రమాన్ని నడిపించి,విజయవంతం చేసిన సందర్భంగా డాక్టరు రమ్య కి వారి టీం సభ్యులకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, కెజిబివి ప్రిన్సిపాల్ రమాదేవి,మానవతా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య ,డాక్టర్ శరత్, మిత్ర ఫౌండేషన్ చంద్రకాంత్ రెడ్డి,శృతిలయా కల్చరర్ అకాడమి చిత్తరంజన్ దాస్ తో పాటు వారి వారు ఫౌండేషన్ సభ్యులుసందీప్,జగన్,శ్రీకాంత్,లతో పాటు కలశాల ఉపాధ్యాయులు మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



### ఉప్పల ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి లో పెద్దూర్ తాండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సభావత్. తార భాయి తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దేవుని పడకల్ యంపిటిసి మూడావత్ రఘు నాయక్ ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, తమ ట్రస్టు ద్వారా తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో, మాజీ యంపిటిసి మూడావత్ రఘు నాయక్ మాజీ సర్పంచ్ మూడవత్ సక్రి కిషన్ నాయక్ గారు మరియు మాజీ వార్డు మెంబర్లు రవి, పుల్యి , రమేష్ గ్రామ పెద్దలు టిక్యి నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, రవి నాయక్, దస్రు నాయక్, శ్రీనివాస్ ,కృష్ణ తదితరులు వివిధ నాయకులు పాల్గొన్నారు.

# సి ఈ ఆర్ క్లబ్ లో.. మహిళా దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 8.:** మందమర్రి సి.ఈ.ఆర్ క్లబ్ లో మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి.స్వరూప రాణి దేవేందర్ ఆధ్వర్యంలో.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, విశిష్ట అతిథి శ్రీమతి పద్మజ (జడ్.పి.హెచ్.ఎస్ మందమర్రి) హెడ్ మిస్ట్రెస్, గౌరవ అతిదులు ఎన్.జయవాని మెడికల్ సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్ రామకృష్ణాపూర్, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, హాజరు కావడం జరిగింది.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి,వేడుకలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మను పూజించు, భార్యను ప్రేమించు, సోదరుని దీవించు, ముఖ్యంగా స్త్రీని గౌరవించు ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకుంటారు, ఎక్కడ స్త్రీలు గౌర వించబడరో.. అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైనను ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. కనుక నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షను ఎదుర్కోవాలంటే మహిళలు తమ తమ రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు.

అలాగే సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగుల భార్యా పిల్లలకె కాకుండా చుట్టుపక్కల గ్రామాల మహిళలకు టైలరింగ్, బ్యూటిషన్ , మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ , డ్రైవింగ్, కంప్యూటర్ వంటి వృత్తి శిక్షణ తరగతులును అందించడం జరుగుతుంది అన్నారు.మహిళలను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించుకున్న ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో.. ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ మందమరి ఏరియా కంది శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం ఎం.డి ఆసిఫ్, సంక్షేమాధికారులు సందీప్,రవి కుమార్,రవళి,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు,మహిళలు, మహిళా ఉద్యోగినిలు, లేడీస్ క్లబ్ మెంబర్స్, సేవా సమితి సభ్యులు, ఫ్యాకల్టీ మేడంలు, పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం మార్చి 8.:** మందమర్రి పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వవేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజని మాట్లాడుతూ ... హైదరాబాదులోని ఫెరెడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న ఇందిరా మహిళా శక్తి మిషన్ ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,అలాగే చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికి ప్రత్యేక మహిళా దినోత్సవ సందర్భంగా నమస్కారాలు తెలియజేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఉచిత బస్సును ఇవ్వడం చాలా సంతోష దాయకమని,మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా, ముందుకు సాగుతున్నారని మహిళలు ప్రతి అంశాలను స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని, పురుషులతో సమానంగా ప్రతి పని చేయగలుగుతున్నారని, మహిళా శక్తి అసాధారణమైనదని మహిళ ఎక్కడ పనిచేసిన ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుందని, ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తుందని, పిల్లల్ని పెంచడం కుటుంబాన్ని నిర్మించడం పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వారిలో స్త్రీ కీలకపాత్ర పోషిస్తుందని మహిళల విజయాలను తలుచుకొని నిర్వహించు కోవడానికి,ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉందని, ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మన జీవితంలో సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా.. తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోలేటి లక్ష్మి, కవిత, స్వరూప, మహేశ్వరి, లక్ష్మి, మౌనిక ,సరిత ,లావణ్య, లక్ష్మి ప్రసన్న, నిర్మల, రమాదేవి ,లలిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో .. మహిళా దినోత్సవ వేడుకలు

### కేక్ కట్ చేసిన మార్కెట్ మహిళ వ్యాపారులు..



అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 8 : మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా..జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు,మంథని నియోజకవర్గం ఇన్చార్జి మాయ రమేష్ సమక్షంలో..మహిళలు కేక్ కోసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు మాయ రమేష్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుండడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు.పురుషులకు తాము తక్కువేం కాదంటూ..మహిళలు ముందుకు వస్తూ ఉండడం శుభపరిణామం అని కొనియాడారు. మహిళలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి మంజుల, బత్తుల సుజాత,పిట్టల శ్వేత,గడ్డం మాలతి, బుర్ర స్వప్న,సరిత, బైరి స్వప్న,షాహిన్,సుష్మ, రజిత, సమీరా, శ్యామల,మరియు, జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్,మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, గడ్డం అనిల్, మందమర్రి మార్కెట్ మహిళా వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# సమిష్టిగా సింగరేణి ఉన్నతకి కృషి చేద్దాం..

సి.ఎం.డి ఎన్. బలరాం

సమష్టిగా సింగరేణి ఉన్నతికి కృషి చేద్దాం

క్రమశిక్షణ, సమయ పాలనతో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలి

రెండు గనుల్లో ఒక షిఫ్ట్ మొత్తం మహిళా ఉద్యోగులతో నిర్వహణ

37 వ సంయుక్త సంప్రదింపుల కమిటీ భేటీలో సీఎండీ ఎన్.బలరామ్

కంపెనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్న గుర్తింపు, ప్రాతనిధ్య, అధికారుల సంఘం నేతలు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, శ్రీలక్ష్మీ పతి గౌడ్

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 8 :** మార్చి 08, 2025సింగరేణి సంస్థను మరింత అగ్రపథంలో నిలపడానికి యాజమాన్యంతోపాటు గుర్తింపు,ప్రాతినిధ్య సంఘం ,అధికారుల సంఘం నాయకులంతా సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు.ముఖ్యంగా ఉద్యోగుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెంచడం ద్వారా. ఉత్పత్తి, ఉత్పాదకతలు పెరిగే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం సాయత్రం గుర్తింపు, ప్రాతినిథ్య కార్మిక సంఘాలతో, అధికారుల సంఘం ప్రతినిధులతో నిర్వహించిన 37 వ జాయింట్ కన్సల్టేటివ్ మీటింగ్ కు అధ్యక్షత వహిస్తూ..కంపెనీ భవిష్యత్తుపై పలు కీలక అంశాలను ప్రకటించారు.ఇప్పటివరకు తెలంగాణకే పరిమితమై ఉన్న సింగరేణి సంస్థ అనతి కాలంలో జాతీయ స్థాయి కంపెనీగా ఎదగనున్నదని, ముఖ్యంగా విదేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్టనున్నదని తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకుండా పలు వ్యాపార విస్తరణ చర్యలను చేపడుతుందని,నేడు అధిక డిమాండ్ ఉన్న కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం ప్రముఖ దేశీయ కంపెనీల ఉమ్మడి భాగస్వామ్యంతో లాభదాయక ప్రాజెక్టులను చేపట్టే అవకాశం ఉందన్నారు. దేశీయ అవసరాల రీత్యా 5 వేల మెగావాట్ల సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందన్నారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ వారితో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, సుమారు 26 వేల కోట్ల రూపాయలను దీనికోసం కంపెనీ వెచ్చించనున్నదని తెలిపారు. ఇక్కడి నిర్మాణం పూర్తయినట్లైతే 5000 కోట్ల రూపాయల వరకూ ఆదాయం చేకూరనున్నదని, తద్వారా 800 కోట్ల రూపాయల లాభాన్ని సింగరేణి అర్జించే అవకాశం ఉందన్నారు. ఈ ప్లాంట్ల నుండి ఉత్పత్తి కానున్న విద్యుత్తు కొనుగోలుకు 25 ఏళ్ల వరకు రాజస్థాన్ సంసిద్ధంగా ఉందన్నారు. సింగరేణి సంస్థ కొత్త గనులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి మరో నెల రోజుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాబోతుందన్నారు. 2025-26 లో మూడు కొత్త ప్రాజెక్టులను ప్రారంభించుకోబోతున్నామని వివరించారు.అలాగే దేశంలో ఇతర చోట్ల లాభదాయకమైన ప్రాజెక్టులను చేపట్టే ఉద్దేశం ఉందని ఇవన్నీ కూడా కంపెనీకి బలమైన ఆర్థిక పునాదులు కల్పించడానికేనని ఆయన స్పష్టం చేశారు. నేటి మన కర్తవ్యం కంపెనీని కాపాడుకోవడం అని, దీని కోసం కార్మిక సంఘాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ వంతు సహకారం అందించాలన్నారు.ముఖ్యంగా సింగరేణి సంస్థ విజయవంతంగా ముందుకు సాగాలంటే కార్మికులు తమ 8 గంటల షిఫ్ట్ సమయంను పూర్తిగా ఉత్పత్తి కోసం వినియోగించాలని అప్పుడే ఉత్పత్తి వ్యయం తగ్గి, కంపెనీ లాభాల బాటలో నడుస్తుంది అన్నారు. నాణ్యత ప్రమాణాలు పెంచాలని, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. గతంతో పోలిస్తే సింగరేణి బొగ్గుకు డిమాండ్ తగ్గుతుందని, సింగరేణి బొగ్గు ధరలు ఇతర అమ్మకందారుల ధరల కన్నా కొంత అధికంగా ఉండటం వల్ల వినియోగదారులు సింగరేణి బొగ్గు కొనడానికి వెనకాడుతున్నారని, ఈ పరిస్థితిలో కంపెనీ ముందుకు సాగాలంటే ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ, రాజ్ కుమార్, ప్రాతినిథ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, మరియు కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్, నాయకులు నరసింహారెడ్డి, అధికారుల సంఘం సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు శ్రీ లక్ష్మీపతి గౌడ్, కార్యదర్శి నరసింహులు వివిధ సమస్యల పైన తమ సూచనలు సలహాలు తెలియజేశారు. సంస్థ విస్తరణ, ఉత్పాదకత పెంపుదల వంటి విషయాల్లో తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ తరపున డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) శ్రీ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం సీ.పి.పి. మనోహర్, జీఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్, జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం శ్రీమతి కవితా నాయుడు, వివిధ కార్పొరేట్ శాఖల జీఎంలు పాల్గొన్నారు.



## మహిళా కానిస్టేబుళ్లను ఘనంగా సన్మానించిన, పోలీసు ఉన్నతాధికారులు..



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం మార్చి 8.:** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో..విధులు నిర్వహిస్తున్న,మహిళ కానిస్టేబుల్స్ మరియుహెూంగార్డులకు శాలువాలతో సత్కరించిన, మందమర్రి సి.ఐ,ఎస్.ఐ లు,కానిస్టేబుల్ సౌజన్యంతో.. కానిస్టేబుల్ అశ్వీత, హెూంగార్డ్ ఉమా, అలాగే పోలీస్ స్టేషన్ లో పనిచేసే జయమ్మ ను, సత్కరించడం జరిగింది.

## కామ్రేడ్ జాకబ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.



ఇఫ్టా జాతీయ నాయకులు కవ్వంపల్లి స్వామి విజ్ఞప్తి.

**అగ్నిధార న్యూస్ (రామగుండం):** ,ప్రజా కళాకారుడు, సిపిఐ నాయకుడు అమరజీవి కామ్రేడ్ జాకబ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 9 న ఉదయం 10.30 గంటలకు గోదావరిఖని న్యూ అశోక్ టాకీస్ ముందు జరుగుతుందని , అనంతరం స్మారక సభ భాస్కరరావు భవన్లో జరుగుతుందని ఇప్టా జాతీయ నాయకులు కవ్వంపల్లి స్వామి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఇట్టి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య లతో పాటు వివిధ రాజకీయ, ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరౌతారని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులు, కళాభిమానులు, సిపిఐ ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏఐటీయూసీ నాయకులకు అభినందనలు




సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నిన్న సింగరేణి భవన్,హైదరాబాద్ లో యాజమాన్యం తో జరిగిన చర్చల్లో యాజమాన్యం హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, హైదరాబాద్ లో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగులకు నెలవారి మందులు ఇచ్చే ఏర్పాటు చేయడం, సింగరేణి హాస్పిటల్స్ లో వైద్యం పొందిన విశ్రాంత ఉద్యోగుల సీపీఆర్ ఎం ఎస్ కార్డ్ నుంచి నిమ్స్ టారిఫ్ ప్రకారం 40% వారి కార్డ్ నిల్వ నుంచి కోత విధించే విధానం నిలిపివేయడం వలన విశ్రాంత ఉద్యోగులకు ఎంతో ఊరట కలిగిస్తుంది. ఇందుకు కృషి చేసినందుకు నేడు హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్లో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య , తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ లను మర్యాద పూర్వకంగా కలసి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్,సంయుక్త కార్యదర్శి సామంతుల నర్సింగ్ రావు, గీస కనకయ్య లు ధన్యవాదాలు తెలిపినారు. భవిష్యత్తు లో కూడా రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేయాలని కోరినారు.

## ఆదర్శవంతమైన జీవితం గడపాలి



సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ ఛైర్మన్ దుర్గం నగేష్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ ఛైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా యైటింక్లైన్ కాలనీలో జరిగిన బొంకూరి చంద్రమౌళి-తిరుమల దంపతుల కుమారుడు విద్యాసాగర్- అఖిలల వివాహ వేడుకలకు తమ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ మహెూత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దంపతులిద్దరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సమత ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, దుర్గం విశ్వనాథ్, దుర్గం వసంత, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, రాపెల్లి కుమార్, గంధం శంకర్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, గూడూరు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ లేకపోతే సృష్టి లేదు... ప్రతి స్త్రీ ని గౌరవించాలి



అడ్మిన్ డీసీపీ సి. రాజు

పోలీస్ శాఖలో మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం.

కమీషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** స్త్రీ లేకపోతే సృష్టి లేదు...ప్రతి స్త్రీ ని గౌరవించాలి అని అడ్మిన్ డీసీపీ సి. రాజు అన్నారు. ఈ మేరకు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, మహిళా అధికారులు, సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం మహిళా సిబ్బందికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సంధర్భంగా అడ్మిన్ మాట్లాడుతూ.... మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, కమీషనరేట్ పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అడ్మిన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, సంపత్ ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్, వెంకట్, వివిధ విభాగాల మహిళ కానిస్టేబుల్లు,హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

## మహిళలకు సన్మానం

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్బంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలకు శనివారం జూలపల్లి గ్రామంలోని ఆదర్శ నగర్ లో గల సాన గార్డెన్ లో శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, అనవేన లక్ష్మీరాజం, జబ్బార్ ఖాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**అగ్ని ధారా న్యూస్,( రామగుండం):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శనివారం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్ ఆధ్వర్యంలో రామగుండం రెండవ డివిజన్ సిక్కువాడలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బండారి కనుకయ్య తో కల్సి దుర్గం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేకు కట్ చేసి మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ. సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని.మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. స్వతంత్రానికి పూర్వం మహిళలకు పురుషులతో సమాన హక్కులు ఉండేవి కావనీ, కేవలం వంటింటికి మాత్రమే పరిమితం ఉండేదని తెలిపారు. స్వతంత్ర అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలకు కూడా పురుషులకు సమాన హక్కులు కల్పించేందుకు పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. అప్పటి ప్రభుత్వం హిందూ కోడ్ బిల్లును తిరస్కరించడంతో తన న్యాయశాఖ మంత్రి పదవిని అంబేద్కర్ తృణపాయంగా వదిలారని తెలిపారు. ఆ మహనీయుని కృషి వల్లనే ఇప్పుడు మహిళలకు ఈ మాత్రం అవకాశాలు వచ్చాయని తెలిపారు.. ఆ మహనీయుని మహిళలంతా గుర్తుపెట్టుకోవాలని వారి ఆశయాల కలుగునంగా పనిచేయాలని తెలిపారు . అంబేద్కర్ కృషి ఫలితమే మహిళా సాధికారత కోసం ఇప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నాయన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతి సంక్షేమ పథకం కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అని, మహిళలు విద్యావంతులుగా ఎదిగినప్పుడే తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తారని, తమ కుటుంబాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి.. ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు చందనగిరి శివ ప్రసాద్, రామటెంకి విశ్వనాథ్, నేతకాని సంఘం నాయకులు బండారి సాయి,బండారి లక్ష్మి, ముడిమడుగుల సరోజ, ఇందిరమ్మ కాలనీ మహిళ అధ్యక్షురాలు కవిత రెడ్డి,వసంత తిరుమల ,లత, స్వర్ణలత కమల్ కౌర్,చాందినీ కౌర్, లక్ష్మి కౌర్, జీద్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు.



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్, మార్చి 8 :** సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఆశా వర్కర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆశ వర్కర్లు ప్రతిరోజు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ అణగారిన వర్గాల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా పనిచేస్తూ చక్కని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో అహర్నిశలు కృషి చేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులతో కలిసి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమను గుర్తించి సన్మానించినందుకు సంతోషంతో లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, ఆడెపు సదానందం, తూర్పాటి భార్గవ్ కృష్ణ,సామాజిక ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే బాధ్యత మహిళలపై ఉంది

### గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** సంస్కృతి సంప్రదాయాలను కాపాడే బాధ్యత మహిళలపై ఉంది అని శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. నాటి నేటి మహిళలకు వ్యత్యాసాలు గమనిస్తే నేటి మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ పాశ్చాత్య సంస్కృతియో, గ్లోబలైజేషన్ విధానాలకో తెలియదు కానీ ముఖ్యంగా భారతీయ మహిళలు మన సంస్కృతిక సాంప్రదాయాలను పాటించడంలోను ముందు తరాలకు అందించడంలోనూ వెనుకబడుతున్నారు. దేశ భౌగోళిక పరిస్థితులను బట్టి, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయ దుస్తులు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వంటి విషయాలలో మహిళలు దృష్టి సాధించాలని ఆరోగ్య భారత్ ఆరోగ్య ప్రపంచాన్ని నిర్మించాలని ఆయన అన్నారు.

# అమ్మలకు అపురూప సన్మానం




### పి ఆర్ టీ యూ వనపర్తి శాఖ

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఆర్టీయూ టీఎస్ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహిళామూర్తులను(అమ్మలను) అపురూపంగా సన్మానించారు. చెన్న పద్మ, పద్మావతి, జమునా రాణి పి ఆర్ టీ యూ -టీ ఎస్ రాష్ట్ర బాధ్యుల చేతుల మీదుగా పి ఆర్ టి యు -టీ ఎస్ జిల్లా కేంద్ర కార్యాలయంలో చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా డాక్టర్ ఏకే కమెర్ రెహమాన్,(సంఘ సేవకురాలు), బక్షి ప్రసన్నలక్ష్మి( క్లాసికల్ డాన్సర్ ), శివ పార్వతి ఏ ఎస్ ఐ, శ్రీమతి రాణి భరోసా ఎ ఎన్ ఎమ్, సుమిత్ర ఉపాధ్యాయురాలు, రమాదేవి ఉపాధ్యాయురాలు లకు వారు చేసిన విశిష్ట సేవలకు గాను సంఘపక్షాన శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ముఖ్య కార్యకర్తల సమావేశం



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్ రూరల్::** సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈరోజు భారతీయ జనతా పార్టీ. కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్. పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీగా గెల్పొందడం అంటే మనకు చాలా గర్వకారణం అని రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కూడా కష్టపడి పనిచేసే వార్డు నెంబర్ నుండి జెడ్పిటిసి స్థాయి వరకు అన్నిటిలోనూ పోటీ చేసే విధంగా పనిచేసే ఉద్యమాలు నిర్వహించి మనం స్థానిక సంస్థల ఎలక్షన్లలో గెలుపొందాలని కార్యకర్తలకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కడారి అశోక్ రావు, సౌదరి, మహేందర్ ,వేల్పుల రాజన్న, కొమ్ము తిరుపతి, మండలంలోని అన్ని గ్రామాల సీనియర్ నాయకులు శక్తి కేంద్ర అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ లను పట్టించుకోవాలి

### టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య . రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్

**అగ్నిధార న్యూస్మహబూబ్ నగర్ :** జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్, లు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జి డబ్ల్యూ జిల్లా కమిటీ అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, కార్యదర్శి గోపాల్, ఆధ్వర్యంలో సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో మీడియాకు గడ్డుకాలం ఏర్పడిందన్నారు. మన ఫెడరేషన్ సంఘం ఒక్కటే జర్నలిస్టుల సమస్యలు తీర్చడంలో ముందుందని గుర్తు చేశారు. ఇండ్ల స్థలాలు గాని హెల్త్ కార్డులు గాని అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు అందరు బిపిఎల్ క్రింద నే వస్తారన్నారు. జర్నలిస్ట్ లకు బిపిఎల్ కోటా లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్ల స్థలాల పట్టాలు జర్నలిస్టుల కోటా కింద ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రైల్వే పాసులు పునరుద్ధరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు రోజు రోజు గౌరవం లేకుండా పోతుందన్నారు . ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు .ఇతర రాష్ట్రాల తరహాలో జర్నలిస్టులకు రిటైర్మెంట్ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేరళ,కర్ణాటక తమిళనాడులో చట్టం చేసి త ద్వారా జర్నలిస్టులకి ఇండ్లు హెల్త్ కార్డులు ఇండ్లను కట్టించి ఇస్తుందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడికేషన్ కార్డులు ఇప్పించిన ఘనత టి డబ్ల్యూ జేఎఫ్ దే అన్నారు. బిజెపి ప్రభుత్వం కులాల మతాల పేరుతో రాజకీయం చేస్తుందని మండిపడ్డారు.రాష్ట్రం లో మీడియా పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ విషయంపై ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. జర్నలిస్టులకు రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల పైన జిల్లా ప్రత్యేక దృష్టి పెట్టి పట్టుదలతో సమస్యలను తీర్చాలని జిల్లా కమిటీని కోరారు. జర్నలిస్ట్ లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైల్వే పాస్ రాయితీనీ రద్దు చేసిందని తెలిపారు. పెద్ద పెద్ద కంపెనీలకు రాయితీలు ఇచ్చి జర్నలిస్ట్ లకు ఇచ్చే రైల్వే పాస్ రాయితీనీ రద్దు చేయడం దారుణం అన్నారు. కులాల మతాలను విభజించి బిజెపి ప్రభుత్వం రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. భవిష్యత్తులో టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వాన్ని పెంచి అతిపెద్ద సంఘంగా ఏర్పాటు కోసం ప్రతి ఫెడరేషన్ కృషి చేయాలని జిల్లా కమిటీ నీ కోరారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయ్ కుమార్,మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ ల స్థితి గతులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎలక్షన్ల లలో ఎన్నో వాగ్దానాలు ఇచ్చి నేడు ప్రభుత్వాలు జర్నలిస్ట్ లను మోసం చేస్తున్నారన్నారు. జిల్లాల కమిటీలను బలోపేతం చేయాలని సభ్యత్వాలు పెంచాలని కోరారు. మూడు నియోజక వర్గాల వారీగా బాధ్యతలు పంచుకొని మండలాల వారీగా ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో జిల్లాలలో నేడు ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్ట్ ల సమస్య లపై పోరాటం సాగిస్తున్నదని తెలిపారు. ఏన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది నాయకులు మారినా సరే ఒక్క సారి అధికారం లోకి వస్తె బినామీల. పేర్ల 100 ల ఎకరాలు.. వేల కోట్ల ఆస్తులు సంపాదిస్తారనీ ఆరోపణలు ఎన్నో ఉన్నాయి . జర్నలిస్ట్ లకు మాత్రం జర్నలిస్ట్ కోటాలో స్థలాల పట్టాలు ఇచ్చి రాజకీయం చేస్తారని మండి పడ్డారు. జర్నలిస్ట్ లకు ఇచ్చిన హెల్త్ కార్డులు కూడ ఏ కార్పోరేట్ ఆసుపత్రి లో పని చేయడం లేదని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్ట్ లకు రక్షణ చట్టం కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.మొలకల పల్లి గోపాల్ కారదర్శి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ ల అనేక సమస్యల పై సంఘం పోరాటాలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో బలమైన సంఘం గా టి డబ్ల్యూ జె ఎఫ్ ను నిర్మాణ పరంగా రాబోయే కాలంలో ప్రతి జర్నలిస్ట్ పని చేయాలనీ పిలుపు నిచ్చారు. జిల్లాలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో ఐ ఎఫ్ డబ్ల్యూ జె నాయకులు ఉమా మహేశ్వర్ రావు మాట్లాడుతు జర్నలిస్ట్ లకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని,సంఘం బలోపేతం కోసం జర్నలిస్ట్ లు కృషి చేయాలని కోరారు., జిల్లా సీనియర్ జర్నలిస్ట్,నాయకులు మంగళ గిరి యాదగిరి మాట్లాడారు. జిల్లా లో ఫెడరేషన్ అభివృద్ధి కోసం పలు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం డి రఫీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, కోశాధికారి ఎం. వేణుగోపాల్,ఉపాధ్యక్షులు సి ఆనంద్, సంయుక్త కార్యదర్శులు ఎం. దాసు, జీ.రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి రాం మోహన్, జిల్లా నాయకులు రామకృష్ణా రెడ్డి, మోహన్ గౌడ్,జీ. ఆనంద్,భాస్కర్, నరసింహా లు తదితరులు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.




# సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర

### మహిళలు శ్రమజీవులు వారిని గౌరవించడం మన బాధ్యత
### అవకాశాలు వస్తే మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు
### చదువు ఒక్కటే ప్రామాణికం కాదు చేసే ప్రతి పనిని దైవంగా భావించడం నిజమైన చదువు
### మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** మహిళా దినోత్సవంసందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా మహిళలతో కలసి ఉత్సవాలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్ధులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం బి.ఆర్.ఎస్ మాజీ మహిళా ప్రజాప్రతినిధులను వాసంతి సన్మానించారు.మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డివృద్ధులకు స్వయంగావడ్డించి బోజనాలు ఏర్పాటు చేసారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలి అని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.మహిళను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ మహిళలకు ప్రాధాన్యత కలిపించి వారు స్వయంగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు.వాసంతి మాట్లాడుతూ కె.సి.ఆర్ మహిళలకు కళ్యాణ లక్ష్మి,వడ్డీలేని రుణాలు,కె.సి.ఆర్ కిట్టు ,ప్రసూతి దావఖానలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి తోడ్పద్దారని అన్నారు.నా ఎదుగుదలలో నా భర్త నిరంజన్ రెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు.మహిళల నాయకులు డాక్టర్.నిర్మల, మహిళా అధ్యక్షురాలునాగమ్మ,నందిమ ల్ల.శారద,ప్రమీలమ్మ, సుదర్శ న మ్మ,మణెమ్మ,శివమ్మ, ఈశ్వరమ్మ,గోవిందమ్మ,షేమిం మాట్లాడు తూ నిరంజన్ రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు.రైతు బంధు,రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానావస్థలు పడుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు.ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య,ఉంగ్లమ్.అలేఖ్య,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డిజిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల. అశోక్,వనంరాములు,రాళ్ళ.కృష్ణయ్య,కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,మాణిక్యం, దిలీప్రెడ్డి,జగన్నాథం నాయుడు,గంధం.పరంజ్యోతి,చిట్యాల.రాము,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ నాయకుల శ్రమధానం..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రం నుండి జూలపల్లి గ్రామంలోని శ్రీరాంనగర్ వరకు ప్రధాన రహదారిలో గల గుంతల్లో శనివారం మొరం మట్టి పోయించి శ్రమధానంతో గుంతలను బీఆర్ఎస్ నాయకులు పూడ్చివేశారు. మొరం మట్టితో వెళు_న్న ట్రాక్టర్లను ఆపి గుంతల వద్ద పోయించారు. బీఆర్ఎస్ నాయకులు శ్రమధానంతో వాటిని పూడ్చినారు. వాహనాల, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిన గుంతలను పూడ్చివేసే కార్యక్రమం నిర్వహించినందుకు వాహనదారులు, ప్రయాణికులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, జూలపల్లి, సిద్దిపల్లె మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, నాయకులు నీలం శ్రీనివాస్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బిట్టుపల్లి గ్రామంలో పెద్దపులి సంచారం

### - పులి పాద ముద్రలను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు





**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపులి సంచారంతో మంథని మండలంలో ఒక్కసారిగా ప్రజలు భయాందోళనకు గురి చెందుతున్నారు. మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో శనివారం రాత్రి సమయంలో గ్రామాన్ని ఆనుకొని ఉన్న పంట పొలాలలో ఒక్కసారిగా పెద్దపులి కనిపించింది.బిట్టుపల్లి గ్రామానికి చెందిన బోనగిరి సతీష్ అనే రైతు సాయంత్రం పొలం పనులు ముగిశాక ఇంటికి వచ్చే మార్గం మధ్యలో మంథని సదయ్య అనే రైతు పొలంలో పెద్దపులి కనిపించినట్టుగా గ్రామంలో తెలపడంతో వెంటనే సంబంధిత ఫారెస్ట్ అధికారులకు , పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు వచ్చి పులి పాద ముద్రలను గుర్తించి డి ఎఫ్ ఓ శివయ్య , సి ఐ రాజు ,ఎస్సై లు రమేష్ , సత్యనారాయణ , బి ఎఫ్ ఓ ,ఫారెస్ట్ సిబ్బంది ,పోలీసు సిబ్బంది తో కలిసి బిట్టుపల్లి గ్రామంలో పర్యటించి ప్రతి ఒక్కరికి జాగ్రత్తలు తెలుపుతూ ఎవరు కూడా రాత్రి వేళలో బయటకు రావద్దని ,పాడి పశు వులను ఇంటి ఆవరణలోనే ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు.

# సమాజ నిర్మాణంలో మహిళలది ప్రధాన పాత్ర

## మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి :** మహిళా దినోత్సవం సందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ అధ్యక్షతన ఘనంగా మహిళలతో కలసి ఉత్సవాలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి మహిళా వయోవృద్ధులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం బి.ఆర్.ఎస్ మాజీ మహిళా ప్రజాప్రతినిధులను నిరంజన్ రెడ్డిభార్య వాసంతి సన్మానించారు. మహిళతో కలసి వాసంతి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంజన్ రెడ్డి వృద్ధులకు స్వయంగా వడ్డించి బోజనాలు ఏర్పాటు చేసారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలి అని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. మహిళను ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషులపై ఉన్నదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ మహిళలకు ప్రాధాన్యత కలిపించి వారు స్వయంగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు. వాసంతి మాట్లాడుతూ కె.సి.ఆర్ మహిళలకు కళ్యాణ లక్ష్మి,వడ్డీలేని రుణాలు,కె.సి.ఆర్ కిట్టు ,ప్రసూతి దావఖానలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి తోడ్పడ్డారని అన్నారు. నా ఎదుగుదలలో నా భర్త నిరంజన్ రెడ్డి ప్రోత్సా హం ఎంతో ఉందని అన్నారు. మహిళల నాయకులు డాక్టర్. నిర్మల, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, నందిమల్ల. శారద, సుదర్శనమ్మ, మణెమ్మ,శివమ్మ, ఈశ్వరమ్మ, గోవిందమ్మ,షేమిం మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి ఓడిపోవడం దురదృష్టకరం అని అభివృద్ధి ఆగిపోయిందని వాపోయారు. రైతు బంధు,రైతు రుణ మాఫీ,ఫించన్లు ఆగిపోయి నానావస్థలు పడుతున్నారని అన్నారు.



రాజకీయాలకు అతీతంగా మహిళల అభివృద్ధికి నిరంజన్ రెడ్డి కృషి చేశారని వారిని వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమములో మాజీ ప్రజాప్రతినిధులు సంధ్య తిరుపతయ్య, ఉంగ్లమ్.అలేఖ్య,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, జిల్లా నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్, వనం. రాములు, రాళ్ళ.కృష్ణయ్య, కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి, మాణిక్యం,దిలీప్ రెడ్డి,జగన్నాథం నాయుడు, గంధం. పరంజ్యోతి, చిట్యాల.రాము, గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్,బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.3 కోట్లతో రైతుల సౌకర్యార్థం

# కొత్త చెరువు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో పనుల నిర్మాణానికి రైల్వే అధికారులు చర్యలు**

**రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అండర్ పాస్ రహదారిని పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**కొత్త చెరువు :** కొత్త చెరువు రైతుల సౌకర్యార్థం రూ.3కోట్లతో రైల్వే పాస్ నిర్మాణ పనులు కు సెంట్రల్ రైల్వే అధికారులు ఆమోదం తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో రైతుల పొలాలకు వెళ్లేందుకు కొత్త చెరువు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర సహాయమంత్రి సోమన్న ఆదేశాల మేరకు బెంగళూరు సదరన్ రైల్వే అధికారులు శనివారం కొత్తచెరువు కు విచ్చేశారు. రైల్వే అండర్ పాస్ కింద భారీగా నిలుస్తున్న వర్షపు నీరు బయటకు పంపించేందుకు ప్రత్యేక పైప్లైన్ ను ఏర్పాటు చేయనున్నారు అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లేందుకు రైల్వే లైన్ కింద 20 అడుగుల వెడల్పుతో 11 అడుగుల ఎత్తుతో అదనంగా నూతన అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర రైల్వే అధికారులు రూ.3 కోట్లతో పనులు చేపట్టి అత్యంత త్వరగా పనులు పూర్తి అయ్యేలా రైల్వే అధికారులు తీసుకున్నారు. కేంద్ర రైల్వే అధికారులు ఆమోదించిన ఈ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్ర సహాయ మంత్రి సోమన్న గారి ప్రత్యేక కృషితో ఈకొత్తచెరువు రైతుల ప్రయోజనాల కోసం కొత్త చెరువు పెనుకొండ రహదారి లో ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద భారీగా నిలుస్తున్న వర్షం నీరును తొలగించి ప్రత్యేక పైపులైన్ తో బయటికి పంపే పనులు మంజూరైనందుకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,కేంద్రమంత్రి సోమన్న గారికి రైల్వే ఇంజనీరింగ్



అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లేందుకు అదనంగా నూతన అండర్ బ్రిడ్జి మంజూరైందని ఈ పనులు అత్యంత త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ పాత అండర్ పాస్ కింద నిలబడే వర్షపు నీరు ప్రత్యేక పైప్లైన్లు మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కొత్తచెరువు రైతుల కళా సహకారమైనందుకు కేంద్ర రైల్వే మంత్రికి, కేంద్ర రైల్వే అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొత్తచెరువు ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే నూతన అండర్ పాస్ నిర్మాణము మరియు పాత రైల్వే వంతెన కింద నిలుస్తున్న వర్షం నీరును బయటకు పంపేందుకు ప్రత్యేక పై ప్లాన్ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కొత్తచెరువు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ పరిషత్ గుప్తా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రామ్మోహరావు , పుట్టపర్తి రైల్వే సెక్షన్ ఇంజనీర్ గంగాధర్ ,సెక్షన్ ఇంజనీర్ సతీష్ లోకేష్ ,కొత్తచెరువు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల ఘటనపై కిం కర్తవ్యం

**మహబూబ్ నగర్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. మొదట్లో హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల నుంచి ఆమోదం లభించింది. సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా పడగొట్టడంతో ప్రజల నుంచి సానుకూలత వ్యక్తం అయింది. కానీ అదే హైడ్రా ఇతర నిర్మాణాల మీద పడినప్పుడు.. ఆక్రమణలను తొలగించిన ప్పుడు మాత్రం ప్రజలనుంచి తీవ్ర నిరసన వ్యక్తం అయింది. అందువల్లే హైకోర్టు హైడ్రా అధిపతి రంగనాథ్ ను ప్రశ్నించింది. ఇలాంటి చర్యలు ఇంకోసారి తీసుకుంటే బాగుండదని మండిపడింది. అమీన్పూర్ చెరువు, ఇతర ఆక్రమణల విషయంలో హైడ్రా వ్యవహరించిన తీరు హైకోర్టు ఆక్షేపణలకు కారణమైంది. ఇది ఒక రకంగా ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారిందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను రద్దు చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. ఏర్పాటు చేయబోయే ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా కొంతమంది




ఉద్యమాలు చేశారు. అయితే ఇందులో చాలామంది భారత రాష్ట్ర సమితికి చెందినవారు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. వారే కలెక్టర్ పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నది. అయితే అక్కడ పారిశ్రామిక కారిడార్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అనేక పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి.. ఇక ఆయా ప్రాంతాలలో భూసేకరణ జరుగుతున్నప్పుడు ప్రజలు ఆందోళనలు చేశారు. ఆ సమయంలో పలువురిపై కేసులు నమోదయ్యాయి. హైకోర్టు లగచర్ల ప్రాంతంలో, హకీంపేట ప్రాంతంలో భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడంతో ప్రభుత్వానికి ఒక్కసారిగా షాక్ తగిలింది. ఈ ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే కంపెనీలకు భూములు ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం రైతులను కోరింది. వారికి మెరుగైన ప్యాకేజీ ఇస్తామని.. కంపెనీలలో ఉద్యోగాలు కూడా కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొన్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. అయినప్పటికీ కొంతమంది దీనిని వ్యతిరేకిస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో.. హైకోర్టు ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. హైకోర్టు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని ఆసక్తికరంగా మారింది. గతంలో ఫార్మా కంపెనీలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేయడంతో.. ప్రభుత్వం పారిశ్రామిక కారిడార్ అనే విధానాన్ని తెరపైకి తెచ్చింది. ఇప్పుడు దీనిని కూడా రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చూడాల్సి ఉంది.

# మహిళలు ఎదిగినప్పుడే నిజమైన సాధికారత



**- ఎస్బిఐ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం**

**- జిల్లా భూగర్భ, జల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లావణ్య**

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** మహిళలు ఆర్థికంగా ఎదుగుదలతో పాటు స్వేచ్ఛ జీవితం గడిపినప్పుడే నిజమైన మహిళ సాధికారత అని జిల్లా భూగర్భ జల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి .లావణ్య పేర్కొన్నారు. పెద్దపల్లి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో మహిళలు మహారాణులుగా రాణించడం గర్వించదగిన విషయమన్నారు. కుటుంబ బాధ్యత మోసే వ్యక్తి మరణిస్తే ఆ వ్యక్తి సంపాదించే ఆదాయాన్ని ఇచ్చే వృత్తిలో ఎస్బిఐ లైఫ్ లైఫ్ మిత్రలుగా పని చేస్తూ ఆ కుటుంబానికి భరోసాగా నిలవడం అభినందనీయమన్నారు. ఎస్బిఐ మహిళలను గుర్తించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఎస్బిఐ లైఫ్ కరీంనగర్ ఏరియా డిప్యూటీ రీజినల్ మేనేజర్ కురుమల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ చట్టపరంగా వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రంగంలో పనిచేస్తూ మహిళలు పార్ట్ టైం గా లైఫ్ ఇన్సూరెన్స్ లో అదనపు ఆదాయాన్ని సంపాదిస్తూ కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నారని వివరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచారు. మహిళలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పెద్దపల్లి డివిజన్ మేనేజర్ మెల్ల మురళీమోహన్, బ్రాంచ్ మేనేజర్ కుమారస్వామి, ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

# గోదావరి అర్బన్ బ్యాంకు లో మహిళా దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్ మంథని :** అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా శనివారం రోజున మంథని పట్టణంలోని గోదావరి అర్బన్ బ్యాంకు లో మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంథని జడ్జి స్వాతి గౌడ్ ని సన్మానించి ఉమెన్స్ డే మెమెంటోస్ ను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మేనేజర్ రమేష్ మాట్లాడుతూ... మహిళా దినోత్సవం పురస్కరించుకొని గోదావరి అర్బన్ బ్యాంకులో డిపాజిట్లపై 0.50 శాతం ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు అందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కొరవెన రమేష్, సిబ్బంది శంకర్, గణేష్, శిరీష తో పాటు లాయర్ లత, ఏపిఎం పద్మ, ఉపాధ్యాయురాలు స్రవంతి, మహిళ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్టిఆర్ భవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హైదరాబాద్ :** ఎన్టిఆర్ భవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా నాయకులు, రాష్ట్ర నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టిఆర్కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు. వివిధ రంగాలలో విశిష్ట గుర్తింపు తెచ్చుకుని సామాజిక సేవ చేస్తున్న మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. డి'హబ్ను స్థాపించి మహిళలను ఎంటర్ప్రెన్యూర్లా తీర్చిదిద్దుతున్న వసుంధర కొప్పుల, ఎన్నో ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించిన పద్మావతి త్రిపురనేని, 25 పరిశోధన పత్రాలను సమర్పించిన సీనియర్ జర్నలిస్ట్ కనకదుర్గా వడ్లమాని, సన్నిహిత సెంటర్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్ చిల్డ్రన్ సొసైటీ ద్వారా బాలికలకు సేవలు అందిస్తున్న వంగూరు ఉషారాణి, శుభ సంకల్పం అనే ట్రస్ట్ ద్వారా పేదలకు సేవ చేస్తున్న సుభ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి అరుణ కుమారి, తదితరులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్బ్యూరో సభ్యులు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శు భాకాంక్షలను తెలియజేశారు. మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం ఎన్టిఆర్ స్త్రీలకు ఆస్తిలో హక్కును కల్పించాకే వచ్చిందని అన్నారు. చంద్రబాబు ఎంతో ధైర్యంతో మహిళా సంఘాలను ఏర్పాటు చేశారని అన్నారు. వెలుగు, సీఎంఈవై, ఇండ్ల స్థలాలు వంటి పథకాలలో చంద్రబాబు మహిళలకే ప్రాధాన్యత ఇచ్చి అమలు చేశారని అన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com